

నేటి దినపత్రిక
# సూర్య
ఉత్తరాంధ్ర
www.suryaa.com
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం
మంగళవారం
7-5-2024
పేజీలు6




## కూటమి స్పీడ్‌కు బ్రేకులు? ఫోర్జరీ, చీటింగ్ కేసులపై జిల్లాలో చర్చ!

# ఆంధ్రా మాల్యా.. సీఎం రమేష్!

## గెలుపుపై ప్రభావం ?



(మేజర్‌న్యూస్-అనకాపల్లి)

అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గం కూటమి అభ్యర్థి సీఎం రమేష్ పై నమోదు అయిన ఫోర్జరీ, చీటింగ్ కేసులపై జిల్లాలో జోరుగా చర్చ జరుగుతోంది. అభివృద్ధి ప్రధాత, అనకాపల్లి జిల్లా అభివృద్ధి సీఎం రమేష్ తోనే సాధ్యమని కూటమి అభ్యర్థులు ప్రచారం చేస్తూ వచ్చారు. ఇపుడు అనూహ్యంగా ఫోర్జరీ, చీటింగ్ కేసులు తెరపైకి రావడంతో ఏడు నియోజకవర్గాల అసెంబ్లీ అభ్యర్థులకు మింగుడు పడడం లేదు. దీంతో ఆంధ్రా మాల్యా సీఎం రమేష్ అంటూ అధికార వైసీపీ ప్రచారం కూడా మొదలుపెట్టేసింది. ఈ కేసులకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. సినీ నటుడు వేణుకు చెందిన పిసిఎల్ జాయింట్ వెంచర్ కంపెనీకి 450 కోట్ల నష్టం కలిగించిన ఫోర్జరీ కేసులో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన బిజెపి ఎంపి, పారిశ్రామికవేత్త సిఎం రమేష్‌ను నిందితులుగా చేర్చారు. ఈ ఘటనకు సంబంధించి కేంద్ర మాజీ మంత్రి సాంబశివరావు కుమారుడు కావూరి భాస్కర్‌రావు హైదరాబాద్ లోని సెంట్రల్ క్రైమ్ స్టేషన్‌కు హాజరై వాంగ్మూలం మిగతా 2లో

# గాజువాక వైకాపాలో అంతర్గత కుమ్ములాటలు!



- కలసిరాని క్యాడర్
- చెట్టు పేరు చెప్పుకుంటున్న 'గుడివాడ'
- మరోపక్క బ్లాక్ మెయిల్ రాజకీయాలు కూడా...



గాజువాక,మే 6, మేజర్ న్యూస్ గాజువాక అసెంబ్లీ నియోజక వర్గంలో వైసీపీ కి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. ఇక్కడ నుంచి వైసీపీ అభ్యర్థి మంత్రి గుడివాడ అమర్నాథ్ పోటీ చేస్తున్న సంగతి తెలిసిందే. ఆరంభంలో ఉరికూటి చందు ను అభ్యర్థిగా సుబ్బా రెడ్డి ప్రకటించడంతో గాజువాక సిట్టింగ్ ఎమ్మెల్యే నాగిరెడ్డి వర్గీయులు నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. ఒక్కసారిగా అసమ్మతి పెరగడంతో గుడివాడ ను వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రకటించారు. గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థిగా అమర్నాథ్ను ప్రకటించినప్పటికీ తిప్పల నాగిరెడ్డి, చందు వర్గీయాలలో వ్యతిరేకత అన్నది పోలేదు. నాగిరెడ్డి వర్గీయులు కూడా తమకి మరో అవకాశం ఇవ్వలేదనే కోపంతో వీరు కూడా అంతగా అమర్నాథ్ కు సహకారం అందించలేనట్టు కనిపిస్తుంది.తిప్పల నాగిరెడ్డి,ఉరుకూటి చందు వర్గీయులు టీడీపీ తో లోపాయికారి ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలుస్తుంది. వైసీపీ లో ఉంటూ టీడీపీకి సపోర్టుగా పనిచేస్తున్నట్లు తెలిసింది.గుడివాడ లో స్థానిక పెద్దలపట్ల గౌరవం లేకపోవడం ఎవరు వైసిపి లోనికి వచ్చిన అంతగా ఆసక్తి కనబర్చకపోవడంతో ఇంకా అమర్ నాథ్ లో కుర్ర తనం పోలేదని సీనియర్లు వ్యాఖ్యానిస్తున్నారు. ఇది అంత మంచిది కాదని పలువురు సీనియర్ నాయకులు అంటున్నారు. జగన్ ను చూసి ఇక్కడ ఓట్ వేయరని సంగతి గుర్తు పెట్టుకోవాలనే సూచిస్తున్నారు. అమర్నాథ్ పనిచేస్తున్న క్యాడర్ ని దూరంగా పెడుతున్నారని పనిచేయని వారంతా అమర్నాథ్ వెంట తిరుగుతున్నారని దానివల్ల అమర్నాథ్ పొందే ప్రయోజనం మిగతా 2లో

## వైకాపాది అవినీతి తంత్రం..
# ఎన్డీయేది అభివృద్ధి మంత్రం!

- -ఏపీలో కాంగ్రెస్ పోయి..
- వైకాపా వచ్చినా మార్పులేదు
- -దేవాలయాలకు రక్షణ కల్పిస్తాం
- -చెరకు రైతుల జీవితాల్లో వెలుగులు నింపుతాం : ప్రధాని మోదీ



(సూర్య ప్రతినిధి-అనకాపల్లి)

వైకాపాది అవినీతి తంత్రం అయితే.. ఎన్డీయేది అభివృద్ధి మంత్రమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. సోమవారం సాయంత్రం అనకాపల్లి జిల్లా రాజుపాలెంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్‌లో శాండ్, ల్యాండ్, మద్యం మాఫియా పాలన సాగుతోందని, ఈ దోపిడీ నుంచి విముక్తి కల్పించేందుకు ఎన్డీయే ప్రభుత్వాన్ని స్థాపించాలని పిలుపునిచ్చారు. ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదిగిందన్నారు. "అనకాపల్లి నుంచి అనంతపురం వరకూ ఆరులేన్ల జాతీయ రహదారి నిర్మించాం. రాయ్‌పూర్ నుంచి విశాఖపట్నం వరకూ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణంలో ఉంది. కోల్‌కతా నుంచి చెన్నై ఎక్స్‌ప్రెస్ హైవే ఈ ప్రాంతం మీదుగా వెళ్తుంది. 2014 వరకు 4వేల కి.మీ జాతీయ రహదాలు ఉంటే.. ప్రస్తుతం 8వేల కి.మీ.లకు చేరాయి. ఎన్డీయే ప్రభుత్వం ఏపీలోని యువత కోసం పనిచేస్తోంది. ట్రిపుల్ ఐటీ, ఐసర్, ఐఐఎం లాంటి జాతీయ విద్యా సంస్థలు ప్రారంభించాం. పూడిమడకలో గ్రీన్ ఎనర్జీ పార్క్ ప్రతిపాదించాం. నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్క్‌కు రూ.వెయ్యి కోట్ల సాయం అందించాం. వైకాపా మంత్రం అవినీతి. ఎన్డీయే మంత్ర అభివృద్ధి. అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం అనేక ఆటంకాలు కల్పిస్తోంది. విశాఖ రైల్వేజోన్ మంజూరు చేసినా.. రాష్ట్ర ప్రభుత్వం భూమి కూడా ఇవ్వడం లేదు. ఏపీ కోసం కేంద్ర అనేక కార్యక్రమాలు చేపట్టింది. పేదల కోసం 21లక్షల పీఎంఏవై గృహాలు మంజూరు చేస్తే.. వాటిలో సగం కూడా వారికి ఇవ్వలేదు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, పోలవరం ప్రాజెక్టులు వైకాపా ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం. ఈ ప్రాజెక్టులను వైయస్సార్ ప్రారంభించారు. తండ్రి వారసత్వం తీసుకున్న జగన్ వాటిని పూర్తి చేయలేకపోయారు 'అనకాపల్లి చెరకు రైతులకు పెద్ద కేంద్రం. రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల చాలా చక్కెర పరిశ్రమలు మూతపడి రైతులు ఆందోళన చెందుతున్నారు. డబుల్ ఇంజిన్ సర్కారు వచ్చాక చెరకు రైతుల జీవితాల్లో మాధుర్యం తెస్తాం. పెట్రోల్‌లో ఇథనాల్ కలపడాన్ని ప్రోత్సహిస్తున్నాం. దీంతో దాదాపు రూ.8వేల కోట్ల వరకు చెరకు రైతులు లబ్ధి పొందుతున్నారు. ఎన్డీయే ప్రభుత్వం మత్స్యకారుల కోసం ప్రత్యేక మంత్రిత్వశాఖను మిగతా 2లో

### నేటి నుంచి జిల్లాలో హోం
## ఓటింగ్ ప్రక్రియ ప్రారంభం

**నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు.. 51 బృందాలు నియామకం**

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున**

విశాఖపట్టణం, మే 06 : ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు జిల్లాలో 85 ఏళ్లు దాటిన వయోవృద్ధులకు, 40 శాతం అంగవైకల్యం పైబడిన వారికి ఈ నెల 7, 8వ తేదీల్లో హోం ఓటింగ్ నిర్వహిస్తామని, ఈ మేరకు జిల్లాలో పటిష్ట ఏర్పాట్లు చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున పేర్కొన్నారు. జిల్లాలో 1,404 మంది హోం ఓటింగ్ కోసం దరఖాస్తు చేసుకున్నారని, ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేశామని సోమవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. మొత్తం 51 బృందాలను నియమించామని చెప్పారు. ఏడుగురు సభ్యులతో మిగతా 2లో

## బార్ అసోసియేషన్ ఆత్మీయ సమావేశంలో కెకె రాజు



2లో

### అవంతి శ్రీనివాస్‌కి అడగడుగునా
## ప్రజాదరణ



2లో

## కొత్తపల్లి గీతకు ప్రధాని మోడీ ఆశీర్వాదం

**గీతమ్మను ప్రశంసించిన చంద్రబాబు**



అనకాపల్లి: కొత్తపల్లి గీతను ప్రధాని మోడీ ఆశీర్వదించారు. టీడీపీ అధినేత చంద్రబాబు ఆమె సేవల్ని ప్రసంశించారు. మోడీ అనకాపల్లి పర్యటనలో సోమవారం ఈ అరుదైన సంఘటన చోటుచేసుకుంది. అనకాపల్లి జిల్లాలో జరిగిన ప్రధాని మోడీ ఎన్నికల ప్రచార సభలో అరకు పార్లమెంట్ బీజేపీ కూటమి అభ్యర్థి కొత్తపల్లి గీతకు ప్రత్యేక గుర్తింపు లభించింది. సాక్షాత్తు ప్రధాని మోడీ కొత్తపల్లి గీతను అరకు ఎంపీగా గెలిపించాలని కోరడంతో పాటు గీత తలపై చేయి పెట్టి ఆశీర్వదించడం గమనార్హం. ప్రధాని నరేంద్ర మోడీ దగ్గర ప్రత్యేక గుర్తింపు ఉన్న కొత్తపల్లి గీత విజయాన్ని ఆకాంక్షిస్తూ ఆయనే ఆశీర్వదించడం అభినందినీయం. అదే విధంగా మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు కూడా కొత్తపల్లి గీత కోసం ప్రత్యేకంగా చెప్పడం అందరిలో ఆసక్తి నెలకొంది. గతంలో ఎంపీగా పని చేసిన గీతను తిరిగి ఎన్నుకుంటే అరకు పార్లమెంట్ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని, గీత సమర్థురాలని చంద్రబాబు కొనియాడారు. దీంతో అక్కడున్నవారంతా ఆశ్చర్యపోయారు

# గీతం సీటు.. డబ్బుంటేనే..!



- -స్థానికులకూ రేటే..
- -ఎంపీ అయితే.. మరింత గిరాకీ అవుతుందేమో..!
- -శ్రీభరత్ ఓటమే లక్ష్యంగా పని చేస్తున్న యూత్
- -ఫీజులో పైసా కూడా తగ్గించని గీతం అధినేత
- -ఎన్నికల్లో సత్తా చూపాలంటున్న టీడీపీ కేడర్
- -గత ఎన్నికల్లో ఓటుతో బుద్ధిచెప్పిన విశాఖ వాసులు

**విశాఖపట్నం, మే 5, మేజర్‌న్యూస్ :** విశాఖ అంటేనే గీతం విద్యా సంస్థల పేరు బలంగా వినిపిస్తుంది. ఈ సంస్థల అధినేత మతుకుమిల్లి శ్రీ భరత్ ఇప్పుడు విశాఖ ఎంపీగా టీడీపీ తరపున బరిలో ఉన్నారు. తన తాత ఎంవీవీఎస్ మూర్తి రాజకీయ వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్నానని చెబుతూ గత ఎన్నికల్లోనే పోటీ చేసి స్వల్ప ఓట్లతో ఓడిపోయారు. అయితే అప్పటి సానుభూతి మాత్రం ఇప్పుడు లేదు. విశాఖ వాసులు అంతా ఆయనపై ఒంటి కాలిపై లేస్తున్నారు. గీతం విద్యా సంస్థల్లో సీటు కోసం స్థానిక నేతలెవరు వెళ్లినా ముక్కు పిండి మరీ రూ. లక్షల్లో ఫీజులు వసూలు చేయడమే ఇందుకు కారణంగా చెప్పుకుంటున్నారు. ఫీజు తగ్గింపు విషయమై టీడీపీ ముఖ్య నేతలు అధినేత శ్రీభరత్ వద్దకు ఎవరు వెళ్లినా పట్టించుకోకపోవడంతో అదే అదనుగా భావించిన కేడర్ ఇప్పుడు ఓటుతో బుద్ది చెప్పాలన్న కసితో ఉన్నారు. గీతం విద్యా సంస్థల పేరుతో విశాఖ మిగతా 2లో

### వైకాపాది అవినీతి తంత్రం..
## ఎన్డీయేది అభివృద్ధి మంత్రం!

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటు చేశాం. ఏపీలో కాంగ్రెస్ పోయి వైకాపా వచ్చినా మార్పులేదు. రెండూ అవినీతి పార్టీలే. పక్కనే ఉన్న కర్ణాటకలో ట్యాంకర్ మాఫియా, భూ మాఫియాతో ప్రభుత్వం నడుపుతున్నారు.

**శాండ్, ల్యాండ్ మాఫియా విజృంభిస్తున్నాయి..**

ఏపీలో శాండ్, ల్యాండ్ మాఫియా విజృంభిస్తున్నాయి. ఏపీలో దేవాలయాలపై దాడులు జరిగాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక దేవాలయాలకు రక్షణ కల్పిస్తాం. ఏపీ కోసం కేంద్రం అనేక కార్యక్రమాలు చేపట్టింది... కానీ ఏపీ ప్రభుత్వం మాత్రం ఏమీ చేయడంలేదు. పైగా కేంద్ర పథకాలను వైసీపీ ప్రభుత్వం ముందుకు సాగనివ్వలేదు. కేంద్రం విశాఖ రైల్వే జోన్ కేటాయిస్తే, వైసీపీ ప్రభుత్వం అందుకు అవసరమైన భూమిని కూడా ఇవ్వలేదు. కేంద్రం భారీగా ఇళ్లు కేటాయించినా, ఈ ప్రభుత్వం నిర్మించలేదుఉత్తరాంధ్ర సుజల స్రవంతి జలవనరుల ప్రాజెక్టు వైసీపీ ప్రభుత్వ పనితీరుకు పెద్ద ఉదాహరణ. ఈ ప్రాజెక్టును నాడు జగన్ రెడ్డి తండ్రి ప్రారంభించారు. తండ్రి రాజకీయ వారసత్వాన్ని అందుకున్న జగన్, ఈ ప్రాజెక్టును మాత్రం పూర్తి చేయలేకపోయారు. పోలవరం ప్రాజెక్టును అడ్డుకుంటున్నారు. పోలవరం ప్రాజెక్టుకు రూ.15 వేల కోట్లు ఇచ్చాం. వైసీపీ ప్రభుత్వానికి రైతుల గురించి పట్టింపే లేదు. ఎన్డీయే మంత్రం అభివృద్ధి... అభివృద్ధి... అభివృద్ధి. వైసీపీ మంత్రం అవినీతి... అవినీతి... అవినీతి! ఈ రోజున ఏపీలో అనేక పంచదార పరిశ్రమలు మూతపడ్డాయి. రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల చెరకు రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డబుల్ ఇంజిన్ సర్కారుతో చెరకు రైతుల జీవితాల్లో వెలుగులు నింపుతాం. మత్స్యకారులకు బీమా సౌకర్యం కల్పిస్తామని మేనిఫెస్టోలో పేర్కొన్నాం. మత్స్యకారుల కోసం ప్రత్యేకంగా మంత్రిత్వ శాఖను కూడా ఏర్పాటు చేశాం. విశాఖలో ఐఐఎం స్థాపించాం, ఈ ప్రాంతానికి పెట్రోలియం యూనివర్సిటీని తీసుకువచ్చాం, పూడిమడకలో గ్రీన్ ఎనర్జీ పార్క్ కు ఆమోదం లభించింది. నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్క్ ప్రారంభించేందుకు రూ.1000 కోట్ల సాయం అందించాం. దీనివల్ల పెట్టుబడులు వస్తాయి, ఫార్మారంగంలో పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయి. అవినీతి ఎక్కడ ఉంటుందో అక్కడ అభివృద్ధి ఉండదు. ఏపీలో అదే పరిస్థితి నెలకొని ఉంది. రాబోయే ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలి" అంటూ ప్రధాని మోదీ పిలుపునిచ్చారు.

## ఆంధ్రా మాల్యా సీఎం రమేష్ !

(మొదటి పేజీ తరువాయి)

నమోదు చేయడంతో కేసు వెలుగులోకి వచ్చింది. ఏవో రాజకీయ శక్తులు తనపై బురద చల్లుతున్నాయని సీఎం రమేష్ చెబుతున్నారు. కానీ వాస్తవానికి 2023లో జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన వేణు ఫిర్యాదు మేరకు కేసు నమోదు, విచారణ జరుగుతోంది. ఇంటర్‌టెక్ లెన్‌హైడ్రో కన్సార్టి కమ్ జాయింట్ వెంచర్ జనవరి 2002లో జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ (జీపీఏ) ద్వారా భాస్కరరావును తన ప్రతినిధిగా నియమించింది. కాగా టెహ్రీ హైడ్రో డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (%ుండజ%)తో సివిల్ వర్క్‌ల అమలు కోసం కంపెనీ ఒప్పందం కుదుర్చుకుంది. ఈ నేపథ్యంలో

ఉత్తరాఖండ్‌లోని డ్యామ్ నిర్మాణం చేపట్టారు.

జీపీఏ హోల్డర్‌గా, హైడ్రో ప్రాజెక్ట్ పూర్తికి సంబంధించిన అన్ని పనులకు భాస్కర్ రావు అధీకృత సంతకం అవసరం. అయితే 10 నెలల తర్వాత, నవంబర్ 2002లో రిత్విక్ స్వాతి జాయింట్ వెంచర్ (బోగస్ కంపెనీ అని ఆరోపణ)పై అధికారిక సంతకం చేసిన సీఎం రమేష్, భాస్కరరావు సంతకాలను ఫోర్జరీ చేశారని వేణు ఆరోపించారు. ఈ నేపథ్యంలో భాస్కరరావు ఫోరెన్సిక్ ల్యాబ్‌ను సంప్రదించి, ఇందులో ఏదైనా ఫోర్జరీ ఉందా పరీక్షించాలని కోరారు. సదరు సంతకాలు నకిలీవని పరీక్ష నివేదికలు తేల్చడంతో విషయం వెలుగులోకి వచ్చినట్లు విశ్వసనీయ సమాచారం.

వందకోట్ల స్కాం ఏమైంది ?

వందకోట్లకు పైగా అవకతవకలు జరిగాయని అప్పటి తెలుగుదేశం పార్టీ ఎంపీ సీఎం రమేష్ కు చెందిన కంపెనీలపై 2018 అక్టోబర్ లో ఐటీ శాఖ దాడులు జరిపింది. దీంతో ఆయనపై అనర్హత వేటు వేయాలంటూ బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు పార్లమెంట్ నైతిక విలువల కమిటీ కి లేఖ కూడా రాశారు. దీంతో 2019 జూన్ లో సీఎం రమేష్ బీజేపీలో చేరారు. దీంతో ఐటీ దాడులు నిలిచిపోవడమే కాదు 2024 లో అనకాపల్లి ఎంపీ టిక్కెట్ కూడా సాధించారు. మరి ఆ వందకోట్ల అవకతవకలు ఏమైపోయాయో ఎవరికీ తెలియదు. ఈ కేసుల ప్రభావం జరుగనున్న ఎన్నికల్లో ప్రభావం చూపుతుందని అంతా భావిస్తున్నారు.

## గాజువాక వైకాపాలో అంతర్గత కుమ్ములాటలు!

(మొదటి పేజీ తరువాయి)

ఏమీ లేదని పలువురు వాపోతున్నారు. అంత పనిచేస్తున్నట కనిపించిన వీరంతా పల్లా కు అనుకూలంగా వ్యవహరి స్తున్నారు. కచ్చితంగా గాజువాకలో తిరిగి టీడీపీ జెండా ఎగరడం ఖాయంగా కనిపిస్తోంది. జనసేన, బీజేపీ నేతలు కూడా పల్లాకు మద్దతుగా తమ ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. ఇక వామ పక్షాలు కూడా వైసీపీని కాదని కూటమి అభ్యర్థికి తమ మద్దతు అంటున్నారు. గాజువాక నియోజకవర్గం నాగిరెడ్డి వర్గీయులు కూడా తమకి మరో అవకాశం ఇవ్వలేదనే కోపంతో వీరు కూడా అంతగా అమర్నాధ్ కు సహకారం అందించలేనట్టు కనిపిస్తుంది.నుంచి పోటీ చేస్తున్న మిగతా ఎమ్మెల్యే అభ్యర్థులువైసీపీ ఓట్లు చీల్చడం కోసమే పోటీ చేస్తున్నట్లు తెలుస్తుంది. మొత్తానికి గుడివాడ ఓటమి తప్పదని పరిశీలకులు పేర్కొంటున్నారు.

## గీతం సీటు డబ్బుంటేనే..!

(మొదటి పేజీ తరువాయి)

ఎండాడ సర్వే నెంబర్‌లోని రెవెన్యూ భూములను అందినంతా కబ్జా చేసి విశాఖ వాసులకు ఎలాంటి రాయితీ లేకుండా కాలేజీ నిర్వహణపై నగర వాసుల్లో ఇప్పుడిప్పుడే పరిస్థితి అర్థమవుతోంది. తమను తొక్కేసి అంచెలంచెలుగా ఎదగడాన్ని కాలేజీ నుంచి యూనివర్సిటీగా ఎదిగిన పరిణామాలను విశాఖ వాసులు గమనిస్తూనే ఉన్నారు. విశాఖ యువత ఇంజనీరింగ్ చదివేందుకు ఎక్కడికెక్కడికో పోతుంటే...ఎక్కడెక్కడివారినో ఇక్కడికి తీసుకొచ్చి లేని పోని సంస్కృతి పేరిట విశాఖ కల్చర్‌ను దెబ్బ తీస్తున్న ఈ కాలేజీ నిర్వహణపై నగర వాసులకు ఇబ్బందులున్నాయి. పాశ్చాత్య సంస్కృతి పేరిట అందమైన విశాఖ రూపురేఖలను మార్చేస్తున్న ఈ విద్యా సంస్థ తీరుపై అంతా మండిపడుతున్నారు.

ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని...!

అక్రమ రీతిలో ఎదిగిన గీతం విద్యా సంస్థను నిలవరించాలంటే ఆ సంస్థ అధినేత శ్రీభరత్‌ను ఎంపీ గా ఓడించాలని స్థానిక యువత ప్రచారం చేస్తోంది. సోషల్ మీడియా వేదికగా యువతలో ఆసక్తి రేకెత్తించే అంశాలను వివరిస్తూ దూసుకుపోతోంది. మొదటి సారిగా ఆయన 2019 ఎన్నికల్లో ఎంపీగా బరిలో దిగినప్పుడు చేసిన ప్రచారం పట్ల స్థానికులు ఆకర్షితులయ్యారు. అప్పట్లో ఆయనకు అండగా నిలబడ్డారు. కానీ ఎన్నికల తర్వాత ఆయనలో వచ్చిన మార్పుకనుగుణంగా ఇప్పుడు విశాఖ యువత దూరం జరిగింది. మన విశాఖ వనరులతో రూ. వేల కోట్లకు పడగలెత్తిన శ్రీభరత్ ఓటమే లక్ష్యంగా పావులు కదుపుతున్నారు.

గర్వంతో ప్రచారానికి దూరం...!

ఎంపీ అభ్యర్థిగా బరిలో దిగిన శ్రీభరత్ ఆశించిన స్థాయిలో ప్రచారం చేయడం లేదు. అతి విశ్వాసంతోనే ఆయన క్షేత్ర స్థాయికి వెళ్లడం లేదనే ప్రచారం జరుగుతోంది. కింది స్థాయి కేడర్‌ను సమన్వయం చేసుకోవడంలో కూడా ఆయన పూర్తిగా విఫలమయ్యారనే ఆరోపణలున్నాయి. మొత్తానికి ఆయన అతి విశ్వాసం ఈ ఎన్నికల్లో కొంప ముంచేలా ఉందని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. గత ఎన్నికలప్పుడు విశాఖ అర్బన్‌లోని నాలుగు ఎమ్మెల్యే సీట్లను టీడీపీ కైవసం చేసుకుంది. అందుకు అప్పట్లో ఉండే ఊపు వేరే లెక్క. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. అందుకు ఎంపీ అభ్యర్థిగా శ్రీభరత్ క్షేత్ర స్థాయిలో చురుకుగా లేకపోవడమేనని ఆ పార్టీ ముఖ్య నేతలు భావిస్తున్నారు. పార్టీ అధినేత చంద్రబాబుతో బంధుత్వం ఉండడం, మామ బాలకృష్ణ పార్టీలో కీలకంగా ఉండడంతో శ్రీభరత్ విశాఖలో ఎవరి మాటలను ఖాతరు చేయడం లేదనే ప్రచారం జరుగుతోంది. అందుకే ఎక్కడి నుంచో వచ్చి విశాఖ భూములను పూర్తి స్థాయిలో కబ్జా చేసి వ్యాపారాలతో రూ. కోట్లకు పడగలెత్తిన ఆయన విశాఖ వాసులకే వణుకు పుట్టేలా రాజకీయాలు చేస్తున్నాడని ఇప్పుడే వాటికి చెక్ పెట్టకపోతే భవిష్యత్తులో మరిన్ని ఇబ్బందులు వచ్చేలా ఉన్నాయని ఆ పార్టీ నేతలే చెప్పుకుంటున్నారు. అందుకే అంటీముట్టనట్టుగా కూటమి అభ్యర్థులు వ్యవహరిస్తున్నారు.

### నేటి నుంచి జిల్లాలో హెూం
## ఓటింగ్ ప్రక్రియ ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

కూడిన అధికార బృందం ఈ ప్రక్రియను నిర్వహిస్తుందని తెలిపారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పీవో, ఇద్దరు సహాయకులు, వీడియో గ్రాఫర్, ఎస్కార్టు, పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో రహస్య పద్ధతిలో ఓటింగ్ ప్రక్రియ ఉంటుందని వివరించారు. అభ్యర్థులు అన్ని విధాలుగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఫాం-12డి ద్వారా ఇప్పటికే బీఎల్వోలకు దరఖాస్తు అందజేసిన ఓటర్లకు ఇంటివద్దే ఏడుగురు అధికారులతో కూడిన బృందం వెళ్లి ఓటింగ్ ప్రక్రియను నిర్వహిస్తుందని పేర్కొన్నారు.ఒక వేళ 7, 8వ తేదీల్లో ఎవరైనా మిగిలిపోతే మే 9వ తేదీన మరొకసారి అవకాశం కల్పిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. అప్పటికీ ఓటు హక్కును వినియోగించుకోక పోతే తన హక్కును కోల్పోయినట్లేనని స్పష్టం చేశార

## అవంతి శ్రీనివాస్‌కి అడగడుగునా ప్రజాదరణ

ఆనందపురం మే 6 మేజర్ న్యూస్ సోమ వారం, ఆనందపురం మండలంలో43వ రోజు ఎన్నికల ప్రచారం లో అలుపెరగని బాటసారై భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో , బిపి కల్లాలు, పందలపాక ముకుందపురం ముచ్చర్ల గ్రామాలలో ఎన్నికల ప్రచారం కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగిందికార్యక్రమం కి విచ్చేసిన అవంతి,శ్రీనివాస్ కి నాయకులు కార్యకర్తలు ఘనమైన స్వాగతం పలికారురాబోయే ఎన్నికల్లో భీమిలి నియోజకవర్గం లో ఫ్యాన్ గుర్తు పై ఓటేసి నన్ను మూడోసారి ఎమ్మెల్యేగా విశాఖ జిల్లా యంపి అభ్యర్థి అయినా బొత్సా ఝాన్సీ ని గెలిపించి జగనన్న ను ముఖ్యమంత్రిని చేయడానికి మీరంతా సిద్ధమా అని అడగ్గానే మీమంతా సిద్ధం అంటూ మహిళా అక్కాచెల్లెళ్ళు నినాదాలతో హెూరెత్తించారుకార్యక్రమం ను ఉద్దేశించి అవంతి మాట్లాడుతూ గత ప్రభుత్వాలు పాలనలో వైసిపి ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు అన్ని వర్గాలు తో పాటు యస్సి,యస్టి.బిసి.మైనారిటీలకు అన్నింటా పెద్దపీట వేయడమే కాక, రాష్ట్ర ప్రజలు అందరూ సుభిక్షంగా సంతోషం గా ఉండాలనే ఆలోచనతో రాష్ట్రం అంతటా సంక్షేమం దిశగా అడుగులు వేసా

## నర్సీపట్నంలో చలివేంద్రం ప్రారంభం




నర్సీపట్నం, మే 6, మేజర్ న్యూస్ : స్థానిక హరి చారిటబుల్ ట్రస్ట్, అల్లాడ చారిటబుల్ ట్రస్ట్ ల ఆధ్వర్యంలో నర్సీపట్నంలోని బ్రిటిష్ దొరల సమాధుల స్థలంలో ( చెక్క వారి పెట్రోలు బంకు ఎదురుగా) సోమవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ల వ్యవస్థాపకులు పంచాద హరినాథ్, అల్లాడ సురేష్ లు మాట్లాడుతూ, వేసవికాలం ఎండలు మండిపోతున్న నేపథ్యంలో బాటసారులకు దాహార్తిని తీర్చే చలివేంద్ర%శీ% ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. చుట్టుపక్కల మండలాల నుంచి ప్రతి రోజు వందల మంది ప్రజలు నర్సీపట్నం రాకపోకలు సాగిస్తుంటారని వారందరికీ దాహార్తిని తీర్చే విధంగా ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కోన శ్రీను, మునుకోటి విజయ్, సత్యనారాయణ, బోరా కిరణ్, విప్పల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# స్టీల్ ప్లాంట్ పూసే లేదు జగన్ పేరు తలవేలేదు

### -ప్రధానమంత్రి మోడీ ప్రసంగంపై జనాగ్రహం

**అనకాపల్లి మే 6,సూర్యా ప్రతినిధి**



ఉత్తరాంధ్రకు ఎంతో విలువైన విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరం కాకుండా ప్రభుత్వపరంగా కొనసాగిస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కనీసం ఎన్నికల సమయంలో ప్రకటిస్తారని ఈ ప్రాంత వాసులు ఎంతో ఆశతో ఎదురు చూశారు. అయినప్పటికిని స్టీల్ ప్లాంట్ విషయమే కాకుండా వైసిపి ప్రభుత్వం అంటూ జగన్ పేరుని కూడా తలవకుండా మోడీ తన ప్రసంగాన్ని కొనసాగించడంతో సమావేశం కు వచ్చిన ప్రజలు అసహనానికి గురయ్యారు.సోమవారం అనకాపల్లి పార్లమెంటు ఉమ్మడి కూటమి అభ్యర్థుల తరపున నిర్వహించిన ఎన్నికల ప్రజాగళం ప్రచార సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ,తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడులు హాజరయ్యారు. ఈ సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాట్లాడుతూ అనకాపల్లి బెల్లం అద్భుతం, తెలుగు మాట తీయగా ఉంటుందని తెలుగు భాషను అభినందించారు. అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా ఆయనకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నామని అన్నారు .ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం పూర్తి గా అవినీతిమయంగా మారిందని అన్నారు .దేశంలో అన్ని రాష్ట్రాల్లో కన్నా ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జాతీయ రహదారులను ఎక్కువ శాతం నిర్మించామని అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో 24 లక్షల కోట్ల రూపాయలు ఇంటి నిర్మాణాలు పేదల ఇంటి నిర్మాణాలకు కేటాయిస్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అరకొరగా కేంద్ర నిధులతో ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టారని నిధులను పూర్తిగా వాడుకోలేకపోయారని అన్నారు. పోలవరం కాలవకు నిదులిచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేయలేని స్థితిలో ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అనకాపల్లి ప్రాంతంలో పూడిమడకలో గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టు ఏర్పాటుకు ,నక్కపల్లి దగ్గర ఫార్మా సెక్టార్ కోసం కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని అన్నారు. విశాఖపట్నం కి రైల్వే జోన్ కేటాయిస్తే రాష్ట్ర ప్రభుత్వం భూమి కేటాయించకుండా జోన్ అమలుకాకుండా చేసిందని అన్నారు. విశాఖపట్నంకు ప్రతిష్టాత్మకమైన పెట్రోలియం ప్రాజెక్ట్ ,ఐఐటి వంటి సంస్థలను నెలకొల్పి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దామని అన్నారు. వికషిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా అనేక కేంద్ర ప్రభుత్వ పథకాలు రాష్ట్రంలో అమలు చేశామని వాటిని కూడా వైసిపి ప్రభుత్వం తమ పార్టీగానే ప్రచారం చేస్తుందని ఈ విషయంలో బిజెపి కార్యకర్తలు అందరూ కూడా ప్రజలకు తెలియపరిచే విధంగా పనిచేయాలని అన్నారు. ఈ సమావేశం అనంతరం బిజెపి నాయకులు కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి తాను వారికి నమస్కారాలు చెప్పినట్లు చెప్పి బిజెపి ఉమ్మడి కూటమి అభ్యర్థులను గెలిపించేందుకు పనిచేయాలని అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ సైకో జగన్ పోవాలి ప్రజా ప్రభుత్వం రావాలి అంటూ వైసీపీ అరాచకాలపై విరుచుకుపడ్డారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఈ సమావేశానికి హాజరు కాకపోవడంతో పవన్ కళ్యాణ్ తరపున జనసేన పార్టీ నాయకులు నాగబాబు సమావేశంలో పాల్గొని యువతకు ఉత్సాహాన్ని ఇచ్చారు .నాగబాబు మాట్లాడుతున్న సమయం లో యువత హంగామా చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ టిడిపి జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తదితరులు మాట్లాడుతున్నంత సేపు కూడా సభకు వచ్చిన జనం పెద్ద ఎత్తున పవన్ కళ్యాణ్ పేరుతో నినాదాలు చేస్తూ కాబోయే సీఎం పవన్ కళ్యాణ్ అంటూ నినాదాలు చేశారు. ఈ సమావేశంలో అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థి సీఎం రమేష్ , అరుకు ఉమ్మడి కూటమి ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి గీత, జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు జనసేన పార్టీ పెందుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి పంచకర్ల రమేష్ బాబు అనకాపల్లి అభ్యర్థి వనతాల రామకృష్ణ తదితరులతో పాటు అనకాపల్లి విశాఖపట్నం అల్లూరి సీతారామరాజు జిల్లాలలో ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థులు పాల్గొన్నారు

## శబరిమలై దేవస్వామ్ బోర్డ్ స్పాట్ బుకింగ్ నిలుపుదల పై నిరసనలు




భీమునిపట్నం, మే 06, మేజర్ న్యూస్ : శబరిమలలోని స్పాట్ బుకింగ్ సదుపాయాన్ని నిలిపివేసేందుకు ఆన్‌లైన్ బుకింగ్ ద్వారా రోజుకు 80,000 మందిని పరిమితం చేసిన ట్రావెన్ కోర్ దేవ్‌స్వామ్ బోర్డు (టీడిబి) చర్యలపై అఖిల భారతీయ అయ్యప్పధర్మ ప్రచార సభ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు ఆధ్వర్యంలో నిరసనలు చేపట్టారు. విశాఖపట్నం జిల్లా భీమునిపట్నం రూరల్ మండలంలో గల లక్ష్మీపురం గ్రామం శ్రీ అయ్యప్పస్వామి సేవాపీఠం వద్ద జరిగిన విలేకరుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు బెల్లపు హరిప్రసాద్ మాట్లాడుతూకేరళ పోలీసులు గతంలో ప్రవేశపెట్టిన వర్చువల్ క్యూ సిస్టమ్‌ను గత ఏడాది టిడిబి స్వాధీనం చేసుకుంది. ఇది టిడిబి మరియు కేరళ పోలీసుల మధ్య చాలా అపార్థాన్ని సృష్టించింది ఇది12 నుండి 18 గంటల పాటు వేచి ఉండే అయ్యప్ప భక్తులకు చాలా కష్టాలను కలిగించింది. ఇది వర్చువల్ క్యూ సిస్టమ్ యొక్క ఉద్దేశ్యాన్నే దెబ్బతీసింది మరియు కొండ ప్రాంతంలో క్యూలో ఉన్నప్పుడు ఆహారం, నీరు మరియు కూర్చోవడానికి స్థలం లేకుండా వృద్ధులు, పిల్లలు మరియు మహిళలు ఎదుర్కొంటున్న కష్టాలు చాలా ఎక్కువగా ఉన్నాయి. తిరుపతి క్యూ వ్యవస్థను శబరిమలతో పోల్చడం హాస్యాస్పదంగా ఉంది ఎందుకంటే తిరుపతిలో భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాల బోర్డులు అందజేస్తున్నాయి. క్యూలైన్లలో నిలబడిన భక్తులకు వెళ్లే ఆహారం,నీరు,మరుగుదొడ్లు పిల్లలకు పాలు మొదలైన సదుపాయాలు కల్పిస్తున్నాయి. కానీ ఇక్కడ శబరిమలలో నీరు కూడా ఇవ్వడానికి వ్యవస్థ లేదు. ఈ పరిస్థితుల్లో మండల మకరవిల్లకు పండుగ మూడు నెలల ముందు స్లాట్‌లు తెరవడం మరియు స్పాట్ బుకింగ్ లేకుండా చేయడం వంటి తాజా ప్రకటన రహస్య ఎజెండాతో కూడిన వ్యూహంగా కనిపిస్తుంది.ఎలాంటి అధ్యయనం లేదా గురుస్వాములతో చర్చ లేకుండా ఈ తుగ్లక్ నిర్ణయాలను ఎవరు అంగీకరించరు ఈ విధానం మొత్తం వాతావరణాన్ని పాడుచేసి మరో శబరిమల రక్షణ ప్రచారానికి దారి తీస్తుంది. శబరిమల వర్చువల్ క్యూ సిస్టమ్‌ను ప్రవేశపెట్టకముందే శబరిమలలో భారీ సంఖ్యలో రద్దీని చూసింది మరియు అయ్యప్ప భక్తులకు పెద్దగా ఇబ్బందులు లేకుండా అంతా బాగానే జరిగింది. ఈ కొత్త నిర్ణయం వినాశకరమైన మార్గాలను తీసుకురాబోతుండగా, తక్షణమే ఉపసంహరించుకోవాల్సిన అవసరం ఉంది. క్రౌడ్ మేనేజ్‌మెంట్‌పై ఒక నిర్ణయానికి రావడానికి దక్షిణాది రాష్ట్రాలలో కొన్ని సమావేశాలు నిర్వహించి, శబరిమల యాత్రకు సంబంధించి ఏకాభిప్రాయానికి అందరితోనూ చర్చించి శాస్త్రీయ అధ్యయనం జరపాలని టిడిబి ని అభ్యర్థించడమైనది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ అధ్యక్షులుబెల్లపు హరిప్రసాద్,ఉపాధ్యక్షులు డా. పైల అధిమోహన్ రెడ్డి, లక్ష్మీపురం శ్రీ అయ్యప్ప స్వామి సేవాపీఠం ధర్మకర్త డా. గాడు తాతినాయుడు విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు శీరంశెట్టి విశ్వేశ్వరరావు, కార్యదర్శి మద్దిల గురునాయుడు, ఉపాధ్యక్షులు నీలాపు సూర్యనారాయణ పాల్గొన్నారు.

# పాస్టర్ల ఆత్మీయ సమావేశం బొత్స ఝాన్సీ లక్ష్మీ కేకే రాజు

అక్కయ్యపాలెం మే 6 మేజర్ న్యూస్ :విశాఖ ఉత్తర నియోజకవర్గం 51వ వార్డు మాధవధారలో గల గ్రాండ్ మిలాన్ హెూటల్ లో పాస్టర్ పాల్ సుధాకర్ పాస్టర్ కోడి బాబ్జి, పాస్టర్ శ్యామ్ ఆనంద్, పాస్టర్ పాల్ విక్టర్ మరియు క్రైస్తవ మత సోదరుల ఆధ్వర్యంలో పాస్టర్ల ఆత్మీయ సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిదులుగా విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ లక్ష్మీ మరియు విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన్నప్పటి నుండి పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలము ప్రవేశపెట్టి ప్రజల ముంగటికే ఆ ఫలాలను వాలంటీర్ వ్యవస్థ ద్వారా అందిస్తున్నారని. అంతేకాకుండా క్రిస్టియన్ మైనార్టీ సోదరులకు కూడా సముచిత స్థానం కల్పించారని గుర్తు చేశారు. కావున ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సహకరించి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో వీఎమ్ఆర్డీఏ చైర్మన్ సనపల చంద్రమౌళి, నగర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు



# మాడుగులలో వైసీపీకి బిగ్ షాక్



దేవరాపల్లి, మే 6 మేజర్ న్యూస్ : మాడుగుల నియోజకవర్గంలో వైసీపీకి భారీ షాక్ తగిలింది. మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు తన అనుచర వర్గంతో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో అనకాపల్లి పార్లమెంట్ కూటమి అభ్యర్థి సీఎం రమేష్, అసెంబ్లీ అభ్యర్థి బండారు సత్యనారాయణమూర్తి సమక్షంలో

**- సీఎం రమేష్ సమక్షంలో టిడిపిలో చేరిన కిలపర్తి**

**- భారీ చేరికలతో బండారు గెలుపు ఖాయం అంటున్న కూటమి శ్రేణులు**

వందలాదిమంది వైసిపి సానుభూతిపరులతో కిలపర్తి భాస్కరరావు టిడిపిలో చేరారు. మండలంలో 27 గ్రామ పంచాయతీల పరిధిలో పట్టున్న నేతగా భాస్కరరావుకు పేరుంది. సుమారు పదివేల ఓట్లను ప్రభావితం చేసే కిలపర్తి టిడిపిలో చేరడంతో బండారు గెలుపు ఖాయమని కుటమి శ్రేణులు ధీమా వ్యక్తం చేశారు. కిలపర్తితో పాటు దేవరాపల్లి సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, ఎంపీటీసీ మొల్లి కృష్ణమూర్తి, మారేపల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు ఆవు గడ్డ రామ్మూర్తి నాయుడు, కోటిపల్లి నాయుడు, కె.కోటపాడు డీసీసీబీ డైరెక్టర్ చల్లా సత్యనారాయణ, దేవరాపల్లి కోపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ చల్లా తాతీయ్యలు, లంకవానిపాలెం గ్రామానికి చెందిన ఆవుగడ్డ సోంబాబు, కేజే పురం గ్రామానికి చెందిన మద్దిల రమణ, వివిధ గ్రామాలకు చెందిన మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు తదితరులు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు

## ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పై అవగాహన కల్పించాలి.

నర్సీపట్నం అర్బన్ మే 6: రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశాలు అనుసరించి సిబ్బందికి సరైన అవగాహన కల్పించాలని నర్సీపట్నంలో పోస్టల్ బ్యాలెట్ లో ఉద్యోగస్తులను కన్ఫ్యూజ్ చేస్తున్నారని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. కేంద్ర ఎన్నికల కమిషన్ చాలా చక్కగా స్పందిస్తుందని నర్సీపట్నంలో ఎన్నికల అధికారి ఆర్డీఓ జయరామ్ ఎన్నికల కమిషన్ ఆదేశాలు ఏ విధంగా ఇచ్చారో చూసి అవగాహన కల్పించాలని అన్నారు. ఒకసారి స్వస్తిక్ గుర్తు మరొకసారి రైట్ టిక్ మార్కు వాడవచ్చునని అంటున్నారని అన్నారు. ఏ పద్ధతి అవలంబించాలో స్పష్టముగా తెలియజేయాలని అయ్యన్నపాత్రుడు కోరారు. పోస్టల్ బ్యాలెట్ ఓటు వినియోగించుకుంటున్న ఉద్యోగవులు తమ సందేహాన్ని తెలియజేస్తున్నారని రెండు వినియోగించవచ్చా లేదా ఒకే విధానం అమలు చేస్తారా రిటర్న్ గా లెటర్ ఇవ్వాలని ఆయన ఎన్నికల అధికారిని కోరారు . రాబోయే ఎన్నికల్లో ఓట్లు వేసే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పోలింగ్ సిబ్బందికి సరైన అవగాహన కల్పించాలని ఆయన కోరారు.

# మాడుగులను సొంతంగా దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తా

- రైవాడ నీరు రైతులకు అంకితం చేస్తాం
- ఐదు రోజులు కష్టపడండి.. ఐదేళ్లు మీకోసం పనిచేస్తా
- సి ఎస్ ఆర్ నిధులతో మినీ డ్యాములు నిర్మాణం చేపట్టిస్తాం
- స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లుతో యువతకు ఉద్యోగ అవకాశాలు
- దేవరాపల్లి సభలో కూటమి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్, అసెంబ్లీ అభ్యర్థి బండారు



దేవరాపల్లి, మే 6 మేజర్ న్యూస్ : మాడుగుల నియోజకవర్గ ప్రజలంతా ఒక్క అవకాశం కల్పిస్తే మాడుగుల నియోజకవర్గాన్ని సొంతంగా దత్తత తీసుకొని అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తానని కూటమి అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సీఎం రమేశ్ ప్రజలను కోరారు. తనతోపాటు బండారు సత్యనారాయణమూర్తిని గెలిపిస్తే అనకాపల్లి జిల్లాతోపాటు మాడుగుల నియోజకవర్గంలో ప్రత్యర్థులు అసూయ పడేలా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. దేవరాపల్లిలో ఆదివారం రాత్రి బహిరంగ సభలో ప్రసంగించారు. ఉప ముఖ్యమంత్రి ముత్యాలనాయుడితో



విబేధించి బయటకు వచ్చిన సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, కిలపర్తి భాస్కరరావు, అవుగడ్డ రామ్మూర్తినాయుడు, కోటిపల్లి నాయుడు తదితరులకు బండారు సత్యనారాయణమూర్తితో కలిసి టీడీపీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వీరితోపాటు దేవరాపల్లి, మారేపల్లి నుంచి 1000 కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నాయి. కె.కోటపాడుకు చెందిన డీసీసీబీ డైరెక్టర్ చల్లా సత్యనారాయణ తదితరులు భాజపాలో చేరగా వారికి ఆ పార్టీ కండువాలు వేశారు. సొంత కుటుంబానికే న్యాయం చేయలేని ముత్యాలనాయుడు ప్రజలకు ఏం చేస్తారని ప్రశ్నించారు. తాటాకు చప్పుళ్లకు భయపడే రోజులు పోయాయన్నారు. ఈ ఎన్నికల్లో తండ్రి, కూతురుకి ఓటమి తప్పదన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రైవాడ నీరు రైతులకు అంకితం చేస్తామని, మాడుగులలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేస్తామన్నారు. సి ఎస్ ఆర్ నిధులతో మినీ డ్యాములు నిర్మాణం చేపడతామన్నారు. కూటమి గెలుపు కోసం ఐదు రోజులు కష్టపడితే మీకోసం ఐదేళ్లు కష్టపడతానన్నారు. తెదేపా జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు, మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, నాయకులు పైలా ప్రసాదరావు, పీవీజీ కుమార్, బుద్ద నాగజగ దీశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు చిటిమిరెడ్డి సూర్యనారాయణ కార్యదర్శి శెరఖాన సూర్యనారాయణ, కె. కోటపాడు మండల పార్టీ అధ్యక్షుడు రొంగలి మహేష్, చీడికాడ మండల పార్టీ అధ్యక్షుడు పోతల చిన్నం నాయుడు, పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైసీపీలో చేరిన 53 వ వార్డు జాకీర్ హుస్సేన్ నగర్ యువకులు పార్టీలోకి ఆహ్వానించిన కే.కే రాజు...



మద్రిపాలెం,మే 6 మేజర్న్యూస్:విశాఖ ఉత్తర నియోజకవర్గం 53వ వార్డు జాకీర్ హుస్సేన్ నగర్ కు చెందిన ముస్లిం యువకులు, 53 వ వార్డు కార్పొరేటర్ బర్కత్ అలీ ఆధ్వర్యంలో వైసీపీలో చేరారు. వీరికి విశాఖ ఉత్తర నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కే.కే రాజు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేకే రాజు మాట్లాడుతూ ముస్లిం యువకుల సంక్షానానికి వారి ఉపాధికి సి.ఎం జగన్ మోహన్ రెడ్డి ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. పార్టీ అభివృద్ధికి ముస్లిం యువకులంతా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తైనాల విజయ్ కుమార్, ఉత్తర నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు, రాష్ట్ర కార్యదర్శి రొంగాలి జగన్నాథం, 53 వ వార్డు అధ్యక్షుడు గుజ్జు వెంకటరెడ్డి, అమర్ రెడ్డి, ఆన్సర్ వల్లి, రామలక్ష్మి, షేక్ నభి, ముస్లిం యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పశ్చిమలో కళింగ ఆత్మీయ సమ్మేళన



మద్రిపాలెం,మే 6 మేజర్న్యూస్:విశాఖ 89వ వార్డు ధనుష్ కన్వెన్షన్, కొత్తపాలెం లో పశ్చిమ నియోజకవర్గం కళింగ సంక్షేమ సంఘం,మరియు వైఎస్ఆర్సిపి పశ్చిమ నియోజకవర్గం పరిశీలకులు డా.బి.ఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు మరియు రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు పేడాడ రమణికుమారి గారి ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం సమావేశం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సంఘ నాయకులు విశాఖ ఎంపీ అభ్యర్థి డా. బొత్స ఝాన్సీ లక్ష్మి, విశాఖ విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, విశాఖ డెయిరి చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ గారికి పోటీచేస్తునందుకు వివిధ సంఘల నాయకులు శుభాకాంక్షలు తెలియజేస్తు తమ మద్దతును తెలియజేశారు.ఈ సందర్భంగా రమణి కుమారి మాట్లాడుతూ రాజకీయంగా కళింగులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎంతో విలువనిచ్చారని, మన సామాజిక వర్గం నుండి శాసన సభాపతిగా తమ్మినేని సీతారాంను ఎంచుకోవడం గర్వకారణమని అన్నారు. కళింగ సామజిక వర్గమంతా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి రుణపడి ఉంటాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వి.ఎం.ఆర్.డి. ఏ చైర్మన్ శ్రీ సనపల చంద్రమౌళి, పశ్చిమ నియోజకవర్గం పరిశీలకులు, మాజీ ఎమ్మెల్యే ఎస్.ఎ రెహమాన్ గారు, ఖారవేల ఎడ్యుకేషనల్, కల్చరల్ అండ్ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పేడాడ నరసింగరావు, గౌరవనీయ ప్రెసిడెంట్ మొదలవలస వెంకట రమణ, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ పైడి శ్రీనివాసరావు, ప్రెసిడెంట్ పూజారి గురునాధ రావు, వైస్ ప్రెసిడెంట్ ఎండ మహంకాళి, ఎక్స్ జీవీఎంసీ కో ఆప్షన్స్ సభ్యులు బెహరా భాస్కరరావు, జే సి ఎస్ కన్వీనర్ గేదెల మురళీకృష్ణ, 89 వార్డు అధ్యక్షులు ఐతం శెట్టి గోపి, వార్డు ఇన్చార్జి దొడ్డి కిరణ్, పిఏసిఎస్ చైర్మన్ ఆళ్ల పైడ్రాజు, వైఎస్ఆర్సిపి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మల్ల శ్రీను, మూల ధనుజయ్, గురుబిల్లి కృష్ణారావు, పేడాడ అప్పలనాయుడు, పప్పల లక్ష్మణ్, సనపల కొండల రావు, కళింగ పెద్దల, కమిటీ సభ్యులు, సంఘం నాయకులు, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

## సార్వత్రిక ఎన్నికల పోలింగ్ విజయవంతం చేయండి

### సాదారణ పరిశీలకులు కె. వివేకానందన్



పాడేరు, మే 6,మేజర్ న్యూస్:సార్వత్రిక ఎన్నికల పోలింగ్ను విజయ వంతం చేయాలని సాదారణ పరిశీలకులు కె. వివేకానందన్ స్పష్టం చేసారు. ప్రిసైడింగ్ అధికారులకు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు స్థానిక గురుకుల కళాశాలలో నిర్వహించిన రెండవ విడత శిక్షణ ముగింపు కార్యక్రమంలో సోమవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణలో నేర్చుకున్న అంశాలను, వాట్సాప్ గ్రూపులలో ఉన్న పోలింగ్ ప్రక్రియపై రూపొందించిన వీడియోలను పరిశీలించి ఎన్నికల విధులను నిర్వహించాలని సూచించారు.పాడేరు అసెంబ్లీ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ భావనా వశిస్ట్, అరకు వ్యాలీ అసెంబ్లీ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి వి. అభి షేక్ మాట్లాడుతూ బాధ్యతా యుతంగా ఎన్నికల విధులు నిర్వహించాలని చెప్పారు. అధికారులు సమన్వయంతో పని చేసి పోలింగ్ శాతాన్ని పెంచాలని సూచించారు. సెక్టార్ అధికారులతో అవసరం లేకుండా పోలింగ్ ప్రక్రియ చేపట్టాలని అన్నారు. పాడేరు అసెంబ్లీ నియోజక వర్గం పరిధిలో 242 మంది కి, అరకు వ్యాలీ అసెంబ్లీ నియోజ వర్గం పరిధిలో 230 మందికి శిక్షణ అందించడం జరిగిందన్నారు. శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివి పాట్ నిర్వహణ, పి . ఓ డైరీ నిర్వహణపై అవగాహన కల్పించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పక్కాగా అమలు చేయాలని స్పష్టం చేసారు. ఫారం 17సి, మాక్పోల్ సర్టిఫికేట్, బ్లాక్ కవర్ సర్టిఫికేట్లను నిర్వహణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు, పి. ఓలు, ఎపి ఓలు తదితరులు పాల్గొన్నారు

## మౌనంగానే ముగిసిన మండల సమావేశం



దేవరాపల్లి, మే 6 మేజర్ న్యూస్ : 90 రోజులకు ఒక్కసారి జరగాల్సిన మండల సర్వసభ్య సమావేశం ఎంపీడీవో సిహెచ్ సుబ్బలక్ష్మి అధ్యక్షతన సోమవారం జరిగింది. ఎన్నికల కోడ్ దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి అంశాలపై సమీక్ష నిర్వహించలేదు. ప్రధాన సమస్యలైన తాగునీరు, విద్యుత్తు సమస్యలపై మాట్లాడాలని ఎంపీడీవో కోరారు. దీనిపై ప్రజా ప్రతినిధులు, అధికారులు ఎవరూ స్పందించకపోవడంతో సమావేశ మందిరంలో కొంతసేపు కూర్చొని మౌనంగానే సమావేశాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు చింతల బుల్లి లక్ష్మి, ఉగ్రోకుల గంగ భవాని, మండల ప్రజా పరిషత్ పర్యవేక్షణ అధికారి జి. వి రమణ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీతోనే పేదల బతుకుల్లో వెలుగులు....

### వైసీపీ విద్యార్థి విభాగం జనరల్ సెక్రటరీ నీలి ఉదయ్ కుమార్...



మద్రిపాలెం, మేజర్ న్యూస్: ఎన్నికలు దగ్గరికి వచ్చినా నేపథ్యంలో మళ్లీ అధికారంలోకి వైసిపి పార్టీ రావాలని ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి రెండోసారి రావాలని వైయస్సార్సిపి ఎన్.ఆర్.ఐ టీం తో పాటు వైయస్సార్సిపి విశాఖ జిల్లా విద్యార్థి విభాగం జనరల్ సెక్రెటరీ నీలి ఉదయ్ కుమార్, బోండా ఉమా మహేష్ విశాఖ జిల్లా వైయస్సార్సిపి ఐటీ అధ్యక్షుడు తో పాటు విశాఖ వైసిపి నాయకులు, కార్యకర్తలు విశాఖ ఆర్కే బీచ్ లో విశాఖ స్థానికులు అందరికీ వైసిపి పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టోని ప్రతి ఒక్కరికి అర్థమయ్యే విధంగా వివరించారు. 2019 లో వైసీపీ పార్టీ వచ్చిన దగ్గర నుంచి గడిచిన ఐదు సంవత్సరాలలో వైసిపి ప్రభుత్వం చేసిన పాలన కూడా ప్రజలకి అర్థమయ్యేలా వివరించారు. రానున్న ఎన్నికల్లో వైసిపి నీ మళ్లీ గెలిపించాలని, అధికారంలోకి వైసిపి పార్టీని తేవాలని, ఓటు అందరూ వేయాలని అలాగే రెండోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపించాలని ప్రతి ఒక్కరికి కోరారు

## అయ్యన్న "వస్తున్నా మీకోసం" పాదయాత్రలో జన సునామి



నర్సీపట్నం, మే 6, మేజర్ న్యూస్ : మాజీ మంత్రి , తెలుగుదేశం పార్టీ నర్సీపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి చింతకాయల అయ్యన్నపాత్రుడు నర్సీపట్నం మున్సిపాలిటీలో తలపెట్టిన "వస్తున్నా మీకోసం" పాదయాత్రలో అడుగడుగునా జన సునామీ కనిపించింది. బుధవారం ప్రారంభించిన వస్తున్నా మీకోసం కార్యక్రమం జన సునామీని తలపించింది. బుధవారం పినారిపాలెం జంక్షన్ లో మొదలుపెట్టిన పాదయాత్ర కళాసి కాలనీ, బీసీ కాలనీ, రెల్లి వీధి, కాపు వీధి, పాత సంత బయలు వరకు సాగింది. రెండవ రోజు బుచ్చిరాజు కొట్టు, గవర వీధి, గొల్ల వీధి, కొత్త వీధి, డాన్ బాస్కో స్కూల్ వరకు సాగింది. మూడవరోజు పెద్ద బొడ్డేపల్లి ఆంజనేయ స్వామి గుడి నుండి గంగిరెడ్డి కాలనీ వరకు జరుగగా, నాలుగవ రోజు బలిఘట్టం మరిడమ్మ గుడి నుండి ఎస్సీ కాలనీ, చెక్ పోస్ట్, గొల్ల వీధి, గాంధీ బొమ్మ సెంటర్, మీదుగా పాత బైపురెడ్డిపాలెం వరకు సాగింది. బలిఘట్టంలో వైసిపి నాయకుడు శెట్టి మోహన్ టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఐదవ రోజు 16, 21, 22, 23వ వార్డులలో పాదయాత్ర సాగుతున్న సమయంలో 21వ వార్డు నుండి కొక్కుల కిరణ్ కుమార్, కొండా శ్రీనివాసరావు, రుత్తల రాజబాబు, పసిగడల సర్వేశ్వరరావు , భీమిరెడ్డి అప్పలనాయుడు అయ్యన్నపాత్రుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. అడుగడుగునా అయ్యన్నకు ఘన స్వాగతం లభించింది. ఆదివారం ఎన్టీఆర్ మినీ స్టేడియంలో వాకర్స్ క్లబ్ సభ్యులను, నింజాస్ అకాడమీ క్రీడాకారులను ఆయన కలిసి కూటమి అభ్యర్థులకు ఓటు వేసి సర్వనాశనమైన రాష్ట్రానికి తిరిగి జవసత్వాలు తీసుకురావాలని కోరారు. అయ్యన్న పాదయాత్రతో మునిసిపాలిటీలో పార్టీ కేడర్ మరింత బలోపేతమైందని చెప్పాలి. ఏదేమైనా అయ్యన్నతో పాటు ఆయన కుటుంబ సభ్యులు ఎన్నికల ప్రచారంలో ముమ్మరంగా పాల్గొని ఎమ్మెల్యేగా అయ్యన్నపాత్రుడును, ఎంపీగా సీఎం రమేష్ ను గెలిపించాలని కోరారు. పట్టణంలోని వార్డులలో ఇంటింటి ప్రచారం చేసిన అయ్యన్న సతీమణి పద్మావతి, కోడళ్లు ఎంతో ఓపికతో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందించి అయ్యన్నపాత్రుడును మరల ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరిన ప్రచార శైలిని చూసిన నర్సీపట్నం ఓటర్లు వారిని మెచ్చుకోకుండా ఉండలేకపోయారు. అయ్యన్న అంటే అభివృద్ధి, అభివృద్ధి అంటే అయ్యన్న అనే నినాదాలతో పాదయాత్ర ఆద్యంతం మారుమోగింది. మరో ప్రక్క ఆయన పెద్ద కుమారుడు టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, చిన్న కుమారుడు కౌన్సిలర్ చింతకాయల రాజేష్ అలుపెరుగక ప్రచారం నిర్వహిస్తున్నారు

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



**చోడవరం, మే 6, మేజర్ న్యూస్** - మండలంలోని గోవాడ షుగర్ ఫ్యాక్టరీ ఆవరణ సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. జిల్లా అందత్వ నివారణ సంస్థ, సత్య సాయి సేవ సమితి, విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ సౌజన్యంతో 108 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. శస్త్ర చికిత్సఅవసరమైన 27 మంది, ప్రత్యేక చికిత్స కు మరో ఆరుగురుని గుర్తించి శంకర్ ఫౌండేషన్ కు తరలించారు. కార్యక్రమంలో శ్రీ సత్య సాయి సేవా సమితి కన్వీనర్ కేవీ వి నరసింహమూర్తి, మాజీ కన్వీనర్ సుబ్రహ్మణ్యం, సేవా సమితి సభ్యులు డి శ్రీనివాస్, ఏ జగన్నాథ్, ఫౌండేషన్ ఆప్తాలమిక్ ఆఫీసర్ హరి చందన, క్యాంపు మేనేజర్ అరుణ్ కుమార్, కోఆర్డినేటర్ సతీష్, గవర్నమెంట్ కంటి వెలుగు ఆప్తాలమిక్ ఆఫీసర్ శ్రీనివాసరావు, నర్సింగ్ స్టాప్ అమల, వైద్య సిబ్బంది పాల

## అంజనీవాయుపుత్ర కిక్ బాక్సింగ్ విజేతలు

- కోచ్ అనిల్ కుమార్ - చైర్మన్ ఆర్ ఎస్ నాయుడు



ఆరిలోవ, మే 6( మేజర్ న్యూస్ )ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కిక్ బాక్సింగ్ పోటీలు రైల్వే స్టేడియం, రైల్వే న్యూ కాలనీ విశాఖపట్నం లో ఈ నెల 4, 5 తేదీలలో రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ పోటీలు నిర్వహించారు. కిక్ బాక్సింగ్ పోటీలు కు అంజనీ వాయు పుత్ర కిక్ బాక్సింగ్ అకాడమీ నుంచి విశాఖ జిల్లా తరుపు న 22 మంది పాల్గొన్నారు. వారి లో 13 మంది కి గోల్డ్ మెడల్సు,6 గురుకి సిల్వర్ మెడల్స్ ,3 కి కస్యము వచ్చాయి వారిని అస్ట్ కోచ్ కె . రఘు,ఎం . మదు,కోచ్ సిహెచ్ . అనీల్ కుమార్ ని చైర్మన్ అయిన డాక్టర్ ఆర్ఎస్ నాయుడు ఆధ్వర్యంలో మెడల్స్ అందజేసి, అభినందనలు తెలిపారు.

## కేన్సర్ తో బాధపడుతున్న కిష్టమ్మకు నిత్యవసరవస్తులు అందజేత



భీమునిపట్నం, మే 06, మేజర్ న్యూస్ : భీమిలి మండలం, క్రిష్ణరాజు పేట కొయ్యాన కిష్టమ్మ కొంత కాలంగా కేన్సర్ తో భాధపడుతున్న ఈ కుటుంబానికి వి. ఎస్. ఆర్ కుటుంబ సభ్యుల ఆర్థిక సహకారంతో సోమవారం నిత్యావసర వస్తువులు ఏర్పాటుచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంపాడ శ్రీనివాసరెడ్డి, ప్రసాద్, సురేష్ పాల్గోన్నారు.

## ఘనంగా పోలమాంబ అమ్మవారి ఆలయ వార్షికోత్సవం



ఆరిలోవ, మే 6 (మేజర్ న్యూస్ )జీవీఎంసీ, 9వ వార్డు, సంజయ్ గాంధీ కాలనీ గ్రామ దేవత శ్రీ పోలమాంబ అమ్మవారి 3వ ఆలయ వార్షికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి మేళ తాళాతో వేద మంత్రాల మధ్య ప్రధాన అర్చకులు ప్రతాప్ శ్రీ తేజ శర్మ నేతృత్యంలో అమ్మవారి ప్రత్యేక పూజలు జరిపారు . సాయంత్రం గ్రామ మహిళా భక్తులు అమ్మవారికి సారీ తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించారు. సారీ తో పాటు అమ్మవారిని పల్లకిలో హనుమంతు వాక వరకు ఊరేగించారు. ఊరేగింపులో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ ఆత్మీయ సమావేశంలో కె కె రాజు

అక్కయ్యపాలెం,మే 6 మేజర్ న్యూస్ విశాఖ జిల్లా కోర్టు ప్రాంగణంలో గల బార్ కౌన్సిల్ ఆఫీసులో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రివర్యులు బొత్స సత్యనారాయణ , బొత్స ఝాన్సీ లక్ష్మీ గారు, విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు మరియు విశాఖ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి న్యాయవాదులకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టడమే కాకుండా వారి విద్యకు కూడా తోడ్పాటు అందిస్తున్నారని అన్నారు.

ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, అసోసియేషన్ అధ్యక్షులు బేవర సత్యనారాయణ, జనరల్ సెక్రెటరీ దంతా నరేష్ కుమార్, అశోక కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఎపిక్ న్యూ షిఫ్ట్ కోసం ప్రీ-బుక్కింగ్స్ ప్రారంభించిన మారుతి సుజుకీ




విశాఖపట్నం: మారుతి సుజుకీ ఇండియా లిమిటెడ్ 4వ తరానికి చెందిన ఎపిక్ న్యూ షిఫ్ట్ కోసం ప్రీ-బుక్కింగ్స్ ప్రారంభాన్ని రూ. 11,000/- కి ప్రకటించింది. ఈ సరికొత్త తరంలో, ఎపిక్ న్యూ షిఫ్ట్ తమ ఉల్లాసంగా డ్రైవ్ చేసే అంశం , చురుకుదనం పెంచుతూనే తమ ఎంతగానో ప్రేమించబడే సిగ్నేచర్ స్పోర్టీ డిజైన్ ను రూపొందించింది.మారుతి సుజుకీ స్విఫ్ట్ భారతదేశంలో నంబర్ 1 ప్రీమియం హ్యాచ్ బ్యాక్ గా నిలిచిందనీ మారుతి సుజుకీ ఇండియా లిమిటెడ్ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పార్థో బెనర్జీ చెప్పారు.ఇది ప్రారంభించిన నాటి నుండి ఇప్పటి వరకు 29 లక్షల మంది యజమానులు ఆనందంగా స్వంతం చేసుకున్నారన్నారు. ఆరాధించే అభిమానులతో, ఈ స్పోర్టీ ప్రీమియం హ్యాచ్ బ్యాక్స్ స్పోర్టీ చురుకైన డ్రైవింగ్ పనితీరు కోసం నిరంతరంగా విభాగంలో పునః నిర్వచించబడిందన్నారు. ఇప్పుడు, ఎపిక్ న్యూ షిఫ్ట్ ఈ సుసంపన్నమైన వారసత్వంపై రూపొందడానికి సిద్ధమైందన్నారు. స్విఫ్ట్ మారుతి సుజుకీ కోసం దిగ్గజపు బ్రాండ్, కస్టమర్ అంచనాలను పునర్నిర్వచించడానికి మారుతున్న సమయంతో పాటు అభివృద్ధి చెందిందన్నారు. దీని 29 లక్షల శక్తివంతమైన కస్టమర్ బేస్ మరియు అసంఖ్యాకమైన అవార్డ్స్ %డ% ప్రశంశలు దిగ్గజపు స్విఫ్ట్ ఏ విధంగా శక్తి నుండి శక్తికి మారిందో తెలియచేయడానికి ఒక నిరూపణగా నిలిచాయి. ద ఎపిక్ న్యూ స్విఫ్ట్ అత్యంత తక్కువ ఉద్గారాలతో పర్యావరణానుకూలమైన ఆధునిక అంచనాలను సమతౌల్యం చేస్తూనే తమ ఎంతో ప్రేమించబడే స్పోర్టీ డీఎన్ఏకి వాస్తవంగా నిలిచిందనీ చెప్పారు

# నెల 15 నుంచి తొలి విడత పిచికారి : డి ఎం ఓ



**పార్వతీపురం రూరల్, మే 6, మేజర్‌న్యూస్:** మొదటి విడత స్ప్రేయింగ్(దోమల నివారణ మందు పిచికారీ)పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా మలేరియా అధికారి డాక్టర్ టి. జగన్మోహనరావు ఆదేశించారు. సోమవారం అయినా తన కార్యాలయంలో సబ్ యూనిట్ అధికారులు,మలేరియా టెక్నికల్ సూపర్ వైజర్స్ తో సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఎంపిక కాబడిన 401 మలేరియా ప్రభావిత గ్రామాల్లో ఈ నెల 15 నుండి నిర్వహించనున్న మొదటి విడత ఐఆర్ఎస్ స్ప్రేయింగ్ కు ముందస్తుగా వేసిన ప్రణాళిక ప్రకారం కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు.వీటికి సంబందించిన మార్గదర్శకాలను ఇప్పటికే జారీ చేయడం జరిగిందన్నారు.జిల్లా లో ఉన్న ఏడు సబ్ యూనిట్స్ పరిధిలో స్ప్రేయింగ్ నిర్వహించాల్సిన గ్రామాల వివరాలను పిహెచ్సి ల వారీగా పరిశీలించారు.ఆ యా పరిధిలో సమన్వయ శాఖలతో సమావేశాలు నిర్వహించి ఇంటింటికీ చేపట్టబోయే ఐఆర్ఎస్ స్ప్రేయింగ్ కార్యాచరణ పై సమీక్షించాలన్నారు.స్ప్రేయింగ్ నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలన్నారు.సిబ్బంది సమిష్టి కృషి చేసి మలేరియా,డెంగ్యూ తదితర జ్వరాలు అదుపులో ఉండేందుకు కృషి చేయాలి అన్నారు. ఈ సమావేశంలో ఏఎంఓ సూర్యనారాయణ, విబిడి కన్సల్టెంట్ రామచంద్ర, ఈఓ నాగేం ద్ర, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పలాస మున్సిపాలిటీలో వైసీపీకి భారీ షాక్



**పలాస, మే 6, మేజర్‌న్యూస్:** పలాస మున్సిపాలిటీ 23 వార్డు కి చెందిన వైసిపి ఇంచార్జీ కౌన్సిలర్ గునా మన్మధ రావు అయన అనుచరులతో కలిసి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. మంత్రి గెలుపు కోసం కృషి చేసి గెలిపిస్తే ఈ రోజు మాకు కనీసం గౌర వం లేకపోవడంతో మునిగిపోయే పార్టీ లో ఉండటం ఇష్టం లేక అబివృద్ధి ప్ర దాత అయిన గౌతు కుటుంబం తో నడవాలని గౌతు శిరీష సమక్షంలో తెలుగు దేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో వజ్జ బాబురావు, గాలి క్రిష్ణ, బద్ద నాగ రాజు, సప్ప నవిన్, దువ్వాడ శ్రీకాంత్, రవిశంకర్ గుప్తా, జోగ మల్లి, శాసన పురి మురళి, డొక్కరి శంకర్, అనిల్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**రామభద్రపురం, మే 6, మేజర్‌న్యూస్:** మండల పరిధిలో భూషయ్య వలస గ్రామంలో సోమవారం మడక శ్రీదేవి స్మారిక టో ర్లమెంటు జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు మడక తిరుపతి నాయుడు ప్రారంభించారు ప్రతి ఎట మడక శ్రీదేవి టోర్నమెంట్ నిర్వహించడం ఇక్కడ అనావాయితీ వస్తుంది ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో విజయవంతంగా రాణించాలని క్రీడలు ప్రతి ఒక్కరు విజయపదముగా రాన్నించాలని ఆయన అన్నారు ఈ టోర్నమెంట్ విజయమ పదంలో ముగించాలని అన్నారు మొదటి రోజు బొబ్బిలి కొండకేంగువ జట్టులతో క్రీడాకారులు ప్రారంభించారు క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు ఈ కార్యక్రమంలో టిడిపి వానజ విభాగ రాష్ట్ర నాయకులు కనిమరక శంకర్రావు బుసా యావలస సర్పంచ్ ప్రతినిధి గంట సాయికుమార్ ఎంద్రపు మధు క్రాంతి తదితరులు పాల్గొన్నారు.



# వ్యయ రిజిస్టర్లను పరిశీలించిన పరిశీలకుడు

**సీతంపేట, మే 6, మేజర్‌న్యూస్:** ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల వ్యయానికి సంబంధించిన వ్యయ రిజిస్టర్లను సోమవారం అసెంబ్లీ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు రమాకాంత్ ప్రధాన్ పరిశీలించారు. పాలకొండ అసెంబ్లీ నియోజకవర్గంలో రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో వ్యయ పరిశీలన బృందాలతో రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సంధర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధులకు పలు సూచనలు చేశారు. వ్యయ రిజిస్టర్లలో అభ్యర్థి ఖర్చుల వివరాలను పక్కాగా నమోదు చేయాలని అన్నారు. మరలా మే 11వ తేదీన వ్యయ రిజిస్టర్ల పరిశీలన ఉంటుందని, ఆ రోజు తప్పనిసరిగా పరిశీలన చేయించుకోవాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీల ప్రతినిధులు, వ్యయ పరిశీలన బృందాలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా రెండవ రోజు పోస్టల్ బాలట్ పోలింగ్



**బొబ్బిలి, మే 6, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉపాధ్యాయులు , ఉద్యోగులు రెండవరోజు పోస్టల్ బాలట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సోమవారం ఉదయంనుండి సాయంత్రం వరకు క్యూ లో ఉండి ఉత్సహం గా పాల్గొని ఓటు వేశారు. బొబ్బిలి లో శ్రీ వేణుగోపాల మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బాలట్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని బొబ్బిలి రిటర్నింగ్ అధికారిణి సాయి శ్రీ ఎప్పటి కప్పుడు కేంద్రాన్ని పరిశీలించి పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకున్నారు. అస్సిస్టెంట్ రిటర్నింగ్ అధికారిని రామభద్రపురం తహసీల్దార్ సులోచన రాణి హెల్ప్ డెస్క్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేస్తూ ఓటువేయటానికి వచ్చిన ఓటర్లుకు ఎలాంటి ఇబ్బంది లేకుండా స్వేచ్ఛగా ఓటువేసేలా అన్ని చర్యలు తీసుకున్నారు. బొబ్బిలి నియోజక వర్గంలో మొత్తం పోస్టల్ బాలట్ ఓట్లు ఉండగా రెండు రోజులకు 1592 మంది పోస్టల్ బాలట్ ను వినియోగించుకున్నట్లు రిటర్నింగ్ అధికారి సాయి శ్రీ తెలియచేసారు. అలాగే కొత్తగా ఎన్నిక విధుల ఆర్డర్స్ వచ్చిన వారు,ఎన్నికల విధులుండి ఇప్పటికి ఫారం 12 ఇవ్వని వారికి 7, 8 తేదీలల్లో పోస్టల్ బ్యాలెట్ వేసే అవకాశం కల్పిస్తామని ఆర్వో సాయి శ్రీ తెలిపారు.ఎలక్షన్ విధులు నిర్వహించే సిబ్బంది శతశాతం పోస్టల్ బాలట్ వినియోగించు కొనేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె తెలిపారు. 5,6 వ తేదీలల్లో పోస్టల్ బాలట్ వినియోగించుకొని వారు 7,8 తేదీలల్లో ఓటు వేయవచ్చని ఏఆర్వో సులోచన తెలియచేసారు. వీరితో పాటు ఎఎల్ఎంటి జె సి రాజు ఓటర్ సమస్యలను నివృత్తి చేస్తూ సిబ్బందికి సహకారం అందించారు.

# యోగాస నాలా ద్వారా శారీరక మానసిక ప్రశాంతత శ్రీ హరి శర్మ

**లక్కవరపుకోట, మే 6, మేజర్‌న్యూస్:** నిత్యమూ యోగసనాలద్వా యోగాబ్యాసం చేస్తే మానసిక ప్రశాంతత తో పాటు శారీరక బలం చేకూరుతుందని ఎల్ కోట సుపద ఆశ్రమ నిర్వాహకులు అక్కా జోస్యుల శ్రీ హరి శర్మ అన్నారు ఈ నెల 2 నుంచి ఎల్ కోట సుపద ఆశ్రమం లో వేసవి విజ్ఞాన తరగతులు నిర్వహిస్తున్నారు ఈ తరగతుల్లో పాల్గొన్న విద్యార్థులకు యోగాభ్యసనాలు తెలుగు భాష పై పట్టు నైతిక విలువలను కలిగి ఉండేలా శిక్షణ ఇస్తున్నారు అలాగే భారతీయ సంస్కృతి సంప్రదాయాల పట్ల అవగాహన కలిగిస్తున్నారు సోమవారం జరిగిన శిక్షణా తరగతుల్లో శ్రీ హరి శర్మ పాల్గొని విద్యార్థులకు యోగాసనాల వలన కలిగే లాభాలను తెలిపారు ఈ రోజుల్లో మానవుడు అనేక రకాల ఒత్తిళ్లకు గురి అవుతు అనేక మానసిక రుగ్మతలను కొని తెచ్చుకుంటున్నాడని మానసిక స్థితి బాగుంటే మనిషి ఆరోగ్యాంగా ఉండగలడని అటువంటి మానసిక స్థితిని పొందే విధానాన్ని మన ఋషులు తపస్సు యోగాసనాల ద్వారా పొందవచ్చని నిరూపించి చూపించారన్నారు మన యోగాను ప్రపంచ దేశాలు ఆచరించి ఆ అను భూతిని ఆస్వాదిస్తూ ఉంటే మనం ఇంకా యోగాసనాల వైపు ఇంకా ద్రుష్టి పెట్టక పోవడం దు రదృష్ట కరమన్నారు యోగాసనాలు ద్వారా విద్యార్థుల్లో జ్ఞాపక శక్తీ పెరుగుతుందని ఒత్తిడి లని విద్యను అలాగ మంచి జీవితాన్ని పొందవచ్చన్నారు ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు వెంకటరావు పాల్గొని విద్యార్థులకు పలు విషయాలు బోధించారు.



# సత్యసాయి మందిరంలో సామూహిక సీమంతాలు



**నరసన్నపేట, మే 6, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మారుతీ నగర్ సత్యసాయి మందిరంలో సామూహిక సీమంతాలు నిర్వహించారు. సత్యసాయి మాతృమూర్తి మాతృశ్రీ ఈశ్వరమ్మ డే సందర్భంగా నిర్వహించిన సామూహిక సీమంతాలలో 13 మంది గర్భిణీలకు పూలు పండ్లు నూతన వస్త్రములతో ముత్తైదువల ఆశీర్వచ నాలతో వైభవంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. భగవాన్ సత్య సాయిబాబా ఆశీస్సులు అందే విధముగా పూజాధి కార్యక్రమాలు నిర్వహించి గర్భిణీలకు, పుట్టబోయే బిడ్డలకుభగవంతుని ఆశీస్సులతో ఆరోగ్యవంతమైన సుఖప్రద జీవితాన్ని ప్రసాదించాలని భగవాన్ సత్యసాయి కృపకు పాత్రులు కాగలరని ఆశీర్వదించారు. జిల్లా మహిళా సేవాదళ్ ఇంచార్జ్ ఎం అమ్మాయమ్మ, ఆధ్వర్యంలో మహిళా సేవాదళ్ కార్యకర్తలు రత్నప్రభ, రోహిణి, సత్యకుమారి, జ్యోత్స్నప్రియ, మొదలగు వారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కూటమి దెబ్బకు వైకాపాకు ఓటమి తథ్యం

## యువ నాయకులు రామన్న, శంకరన్న



**శ్రీకాకుళం, మే 6, మేజర్‌న్యూస్:** తెలుగుజాతి గౌరవాన్ని ప్రపంచస్థాయిలో చాటిచెప్పిన ఘనత చంద్రబాబుది,తెలుగువారి జీవితాలను చిన్నాభిన్నం చేసిన ఘనత జగన్ ది. బ్రిటిష్ పాలనను తలదన్నిన జగన్.,హిట్లర్ తరహాలో చరిత్ర పుటల్లో నిలిచిపోతారు. సంక్షేమం పేరిట సంక్షోభం.. పేపర్లకే పరిమితమైన అభివృద్ధి.యువత భవిష్యత్ నిర్వీర్యం.కూటమి దెబ్బకు వైకాపా ఓటమి తథ్యం.ధ్వజమెత్తిన యువ నాయకులు రామన్న, శంకరన్నలు,నైర పంచాయితీలో ప్రజాగళం హాజరైన వేలాది జనం. బ్రిటిష్ పాలనకు మించిన నియంతృత్వ, అరాచక, దుర్మార్గపు పాలనతో జగన్మోహనరెడ్డి చరిత్ర పుటల్లో నిలిచిపోతారని కూటమి అభ్యర్థులు, టీడీపీ యువనాయకులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, గొండు శంకర్ ధ్వజమెత్తారు. దివంగత ఎన్టీఆర్, కింజరాపు ఎర్రంనాయుడు కేంద్రస్థాయిలో, చంద్రబాబు ప్రపంచస్థాయిలో తెలుగుజాతి గౌరవాన్ని నిలిపి ఘనత సాధిస్తే, తెలుగువారి జీవితాలను నాశనం చేసి, భవిష్యత్తును ప్రశ్నర్ధకంలో పెట్టిన ఘనత జగన్ దేనన్నారు. గ్రామీణ మండలం నైర పంచాయితీలో అరవల రవీంద్ర ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ప్రజాగళం కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. భారీ ప్రజా స్పందన నడుమ శ్రేణులతో కలసి విస్తృతంగా పర్యటించిన వారు సూపర్ సిక్స్ పథకాలు, ఉమ్మడి మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి రామ్మోహన్ నాయుడు. గొండు శంకర్ మాట్లాడారు. గత అయిదేళ్ల పాలనను ప్రతి ఒక్కరు చవి చూసారని, వైకాపా నేతలు ఏమీ చేసారో అందరికి తెలిసిందేనన్నారు. ఒక్క అభివృద్ధి పని చేయలేని అసమర్ధ పాలకులని దుయ్యబట్టారు. మీట నొక్కడమే గాని లబ్ధిదారులకు న్యాయం జరిగింది లేదన్నారు. చివరకు ఎన్నికల్లో విజయం కోసం పండుటాకుల ప్రాణాలతో రాజకీయం చేసే స్థాయికి దిగజారిపోయారని విమర్శించారు. బ్యాంకు అకౌంట్లో పింఛన్లు పడతాయన్న భరోసా కూడ నేతలు కల్పించకపోవడంతో.. అన్ని పథకాల లాగానే పింఛను డబ్బులు పడ్డాయా లేదా అన్న అనుమానం వృద్ధుల్లో ఎక్కువైందని చెప్పారు. ఇదీ ఈ ప్రభుత్వానికి ప్రజల్లో వున్న విశ్వాసం అని ఎద్దేవా చేసారు. ఎన్డియేని ఎదుర్కొనే సత్తా లేక వాలంటీర్లను తొలగిస్తారని, పథకాలు రద్దు చేస్తారని అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. జగన్మోహన రెడ్డి నియంతృత్వ పోకడలతో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలిచిపోతారని పేర్కొన్నారు. ఎన్డియే హయాంలో సంక్షేమరాజ్యం రానుందని చెప్పారు. సూపర్ సిక్స్ పథకాలతో సంక్షేమం, మేనిఫెస్టోతో అన్నివర్గాల అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. చంద్రబాబును మళ్ళీ ముఖ్యమంత్రిని చేయాలని, నియోజకవర్గంలో తమను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిరుపేదకు మూడు చక్రాల కుర్చీ అందజేత



**శ్రీకాకుళం, మే 6, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం నగరానికి చెందిన ఒంటరి వృద్ధుడు ముద్దాడ సూర్యనారాయణ నిరుపేద కావటంతో అందులోని నడవలేని స్థితిలో ముఖ్య కూడలిలో ప్రతి రోజు భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఎన్నో రోజులుగా గమనించిన రెడ్ క్రాస్ చైర్మన్ పి.జగన్ మోహన్ రావు స్పందించి ఆయనకు కావలసిన సపర్యలు చేసి, మూ డు చక్రాల కుర్చీని సోమవారం అందజేసి, అవసరమైన చికిత్సను సైతం అందించి ప్రతినెలా మందులను కూడా ఉచితంగా అందిస్తానన్నారు. అలాగే రెడ్ క్రాస్ ని స్ఫూర్తిగా తీసుకొని నగరానికి చెందిన కొన్న. పాపారావు వృద్ధునికి అవసరమైన బట్టలను అందించారు. జగన్ మోహన్ రావు మాట్లాడుతూ నగర పరిధిలో ఎవరై నా నిస్సహాయులుంటే మాకు తెలియ జేయాలని, మా ప్రతినిధులు నంది ఉమా శంకర్, జి. పవన్ కుమార్ లను సంప్రది స్తే మా పూర్తి సహాయ సహకారాలుం టాయని ఈ వృద్ధుని విషయంలో మా ప్రతినిధులు చొరవకు మాటలు లేవని అన్నారు. అనంతరం నిరుపేద వృద్ధుడు రెడ్ క్రాస్ చైర్మన్ జగన్ మోహన్ రావు కు, ప్రతినిధులు ఉమా శంకర్, పవన్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. నిక్కీ అప్పన్న, ఆయిషా బేగం, ప్రతినిధి మదీనా పాల్గొన్నారు.

# విధులకు రాజీనామా చేసిన వాలంటీర్లు

**- రాజీనామా పత్రాలను ఎంపీడీవో కార్యాలయంకు అందజేత**

**- కొత్తూరు వాలంటీర్లు రాజీనామా**



**గరుగుబిల్లి, మే 6, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కొత్తూరు గ్రామ సచివాలయం పరిధిలోని వాలంటీర్లు రాజీనామా చేస్తూ సోమవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి పైల సూర్యనారాయణకు తమ రాజీనా మా పత్రాలను అందజేశారు. ఈమేరకు సచివాల యం పరిధిలోని 13 మంది వాలంటీర్లు తమ విధులకు రాజీనామా చేశారు. కొత్తూరు సచివాలయం పరిధి లోని డి అనూష, పి ఝూన్సీ, ఆర్ రాజేశ్వరి, బి రవి, కె గోవింద రాజు, కె త్రినాధదొర, సి దేవి ,తదితర వాలంటీర్లు రాజీనామా చేస్తూ తమ రాజీనామా పత్రాలను అంద జేశా రు. ఈ సందర్భంగా వాలంటీర్లు మాట్లాడుతూ మాకు నెలసరి ఇచ్చువేతనం తక్కువైనప్పటికీ సేవ చేయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం నిర్దేశించిన ప్రతి పనివి షయంలోనూ సేవ చేయడం జరిగిందన్నారు. ఆయితే మేము ప్రజలకు ఎటు వంటి సేవలు అంద జేయనప్పుడు నెలసరి వేతనం తీసుకోవడం భావ్యం కా దని అందుకే వాలంటీర్ల ఉద్యోగాలకు రాజీనామా చేయడం జరిగిందని పేర్కొన్నారు.

# హత్య కేసుల్లో నిందితుడు అరెస్టు

**మాకవరపాలెం, మే 6, మేజర్‌న్యూస్:** మాకవరపాలెం మండలం లచ్చన్నపాలెం గ్రామ వాలంటీర్ హరి, జెడ్.గంగవరలో రుత్తల శివశంకర్‌లను హత్య చేసిన నిందితుడిని పట్టుకొని అరెస్టు చేసినట్లు నర్సీపట్నం రూరల్ సీఐ హరి తెలిపారు. సోమవారం ఉదయం మాకవరపాలెం పోలీస్‌స్టేషన ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలను వెల్లడించారు. గంజాయి వ్యాపారం పేరుతో నగదు కోసం వి.మాడుగుల మండలం జంపెనకి చెందిన పి.ఉపేంద్ర(24) ఈ హత్యలకు పాల్పడినట్లు చేసినట్లు చెప్పారు. 2021లో మాడుగులలో రెండు హత్యలు చేని బెయిల్ పై తిరుగుతున్న ఉపేంద్ర 2022లో మునగపాకలో ఒక హత్య చేసినట్లు చెప్పారు. ఈ మేరకు ఉపేంద్రను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాకవరపాలెం ఎస్సై రామకృష్ణారావు, సిబ్బంది పాల్గన్నారు.



# పాఠశాలల్లో పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు



**విశాఖపట్నం, మే 6, మేజర్‌న్యూస్:** ఆంధ్రా యూనివర్సిటీ తెలుగు, ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రాన్ని సోమవారం సందర్శించి పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లికార్జున ఎన్నికల విధులు నిర్వర్తించే జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ఇతర జిల్లాలకు చెందిన ఉద్యోగుల కోసం ఈ నెల 5 నుంచి ప్రారంభమైన పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం పోస్టల్ బ్యాలెట్ ఏర్పాట్లపై ప్రభుత్వ ఉద్యోగులను అడిగి తెలుసుకుంటున్న జిల్లా కలెక్టర్ కార్యక్రమంలో పాల్గొన్న జీవీఎంసి ఏడీసీ కె.ఎస్. విశ్వనాథన్ ఇతర ఎన్నికల అధికారులు

# చంద్రబాబు మాయలో పడొద్దు

**- పద్నాలుగేళ్ళుగా ప్రజలను మోసం చేస్తూనే ఉన్నారు - ఇచ్చిన హామీలు 99% సీఎం జగనన్న - రెండు ఓట్లు కూడా ఫ్యాన్ గుర్తు పై వేయండి - ఎమ్మెల్యే సీటుతో పాటు ఎంపీ సీటు కూడా మనదే**

**: యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య**



**నరసన్నపేట/పోలాకి, మే 6, మేజర్‌న్యూస్:** పద్నాలుగేళ్ళు ముఖ్యమంత్రిగా పనిచేసి... ఏ మేలు చేయని చంద్రబాబు మాయలో పడొద్దని... ప్రతి ఇంటికి సంక్షేమాన్ని అందించిన జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని రాష్ట్ర బీసీ సెల్ జోనల్ ఇంచార్జ్ నరసన్నపేట నియోజకవర్గం యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య పిలుపునిచ్చారు.లి సోమవారం లిపోలాకి మండలం గొల్లలవలసలి పంచాయతీలో ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చాలాకాలంగా చంద్రబాబు అబద్ధపు మాటలు.. నెరవేర్చని హామీల విని విని విసిగి వేసారి పోయారని.. ప్రజలు ఈ ఆల్ ఫ్రీ చంద్రబాబుని పూర్తిగా నమ్మడం మానేశారని ఆయన ఆరోపించారు. బంగారం ఫ్రీగా ఇస్తామన్నా జనాలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఎన్నికల ముందు విడుదల చేసిన మేనిఫెస్టోని ఓ భగవద్గీతగా భావించి 99 శాతం హామీలను నెరవేర్చిన ఘనత ఒక్క జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. ఇచ్చిన హామీలనే కాకుండా.. మేనిఫెస్టోలో లేని హామీలను కూడా నెరవేర్చిన మనసున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని ఆయన పేర్కొన్నారు. పేదల కోసం పాటుపడుతున్న ఇలాంటి ముఖ్యమంత్రిని మళ్లీ మనం గెలిపించుకోవాలని.. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని ఆయన ఓటర్లను కోరారు. ఈసారి శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన పేరాడ తిలక్ ను కూడా ఆశీర్వదించి గెలిపించాలని.. రెండు ఓట్లు కూడా ఫ్యాన్ గుర్తుపై వేసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రుణం తీర్చుకోవాలని ఆయన అభ్యర్థించారు. ఈ సందర్భంగా తోటాడ, గొల్లలవలస చెరువులు వద్ద ఉపాధి పని చేస్తున్న ఉపాధి వేతన దారులు వద్దకు వెళ్లి జగన్మోహన్ రెడ్డి చేసిన మంచి పనులను వివరించారు. చంద్రబాబు నాయుడు చేసిన మోసాలను మహిళలు యువకులు రైతులు గుర్తుతెచ్చుకోవాలని.. మళ్లీ ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రిగా.. నరసన్నపేటలో నాన్నగారైన ధర్మాన కృష్ణ దాస్ ని గెలిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ఎంపీపీ ముద్దాడ బైరాగి నాయుడు, పార్టీ అధ్యక్షులు కణతి కృష్ణారావు, జేసి ఎస్ కన్వీనర్ కణితి సత్తిబాబు, యువజన విభాగం అధ్యక్షుడు రెంటి కోట త్రినాధరావు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కల్లేపల్లి లక్ష్మణరావు, స్థానిక సర్పంచ్ పంచి రెడ్డి జగన్నాథం, ఎంపీటీసీ జయరాం తోపాటు పోలాకి మండల సర్పంచులు, ఎంపీటీసీలు వైవి రమణమూర్తి, భావన వైకుంఠరావు, బోర సోమేశ్వరరావు, తూలుగు అశోక్, మజ్జి లక్ష్మీనారాయణ, కరిమి శ్రీనివాసరావు తోపాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

# ల్యాండ్ టైట్లింగ్ ఆక్ట్‌పై నోరు విప్పండి

**- మోడీ కి ఆడారి కిషోర్ సవాల్**

**- సీఎం రమేష్..డబ్బు మదం కాదు, దమ్ముంటే నాతో డిబేట్ కి రా**

**- కూటమి అభ్యర్థికి వైకాపా ఎంపీ ఇంచార్జి ఆడారి కిషోర్ సవాల్**



**అనకాపల్లి, మే 6, మేజర్‌న్యూస్:** ప్రతిపక్షాలు ఇష్టానుసారంగా తప్పుడు ప్రచారం చేస్తున్న ల్యాండ్ టైట్లింగ్ ఆక్ట్ పై నోరు విప్పి, నిజాలు చెప్పాలని ప్రధాని నరేంద్ర మోడీ కి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి లోక్ సభ ఇంచార్జి ఆడారి కిషోర్ కుమార్ బహిరంగ సవాల్ విసిరారు. సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ ఈ చట్టం అద్భుతంగా ఉందని, తమ పార్టీ మద్దతు ఇస్తోందని, టీడీపీ నేత పయ్యావుల కేశవ్ అసెంబ్లీ లోనే చెప్పారన్నారు. ఈ చట్టం పై అవాస్తవాలు ప్రచారం చేస్తున్న టీడీపీ నేతలు చంద్రబాబు, లోకేష్ లపై సిఐడి కి ఫిర్యాదు చేశామని, వాళ్ళు విచారణ చేస్తారన్నారు. సీఎం రమేష్..డబ్బు మదం కాదు, దమ్ముంటే నాతొ డిబేట్ కి రా కేవలం డబ్బు మదం తప్ప మరో అర్హత తప్ప కూటమి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ కు లేదని, దమ్ముంటే తనతో డిబేట్ కు రావాలని ఆడారి కిషోర్ కుమార్ సవాల్ విసిరారు. కడప నుంచి కోట్లాది రూపాయలతో వలస వచ్చి, అనకాపల్లి ని ఉద్ధరిస్తానని బీజేపీ అభ్యర్థిగా వచ్చారని, అతనికి కనీసం అనకాపల్లి ఎల్లలు కూడా తెలియదన్నారు. గత పదేళ్లుగా రాజ్యసభగా సభ్యునిగా ఆంధ్ర ను ఏమాత్రం ఉద్ధరించారో చెప్పాలన్నారు. తనకు ఏపీ లోని సమస్యలు పూర్తిగా అవగాహనా ఉందని, సీఎం రమేష్ కు దమ్ముంటే తనతో ఓపెన్ డిబేట్ కు రావాలని సవాల్ విసిరారు. కడప, తెలంగాణ కు చెందిన వందలాదిగా వాహనాలు తరలించి అనకాపల్లి లో ప్రచారం వాడుతున్నారన్నారు. అతని చిత్తశుద్ధి ఇక్కడే తెలిసిందన్నారు. స్థానిక వాహనాలను వాడితే స్థాయి స్థానిక యువతకు కొంత ఉపాధి జరుగుతుందన్నారు. కనీసం ఈ మాత్రం సాయం కూడా స్థానికులకు చెయ్యడం ఇష్టపడని వ్యక్తి ఎంపీ అయితే ఏమి ఉద్ధరిస్తాడని మండిపడ్డారు. ఇక అనకాపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి కొణతాల రామకృష్ణ గతంలో మంత్రిగా ఉంది ఏమి ఉద్ధరించాడో తమకు తెలుసునని, అతని గురించి వ్యాఖ్యానించడం కూడా సమయం వృధా అన్నారు. ఈ సమావేశంలో స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులూ తదితరులు పాల్గొన్నారు.

## రెండో రోజు సజావుగా

# కొనసాగిన పోస్టల్ బ్యాలెట్

**విశాఖపట్నం, మే 6, మేజర్‌న్యూస్:** ఎన్నికల్లో విధులు నిర్వర్తించే ఉద్యోగుల కోసం ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ కార్యక్రమం రెండో రోజు సజావుగా కొనసాగింది. ఆంధ్రా యూనివర్సిటీ ఇంగ్లీషు, తెలుగు మీడియం పాఠశాలలో జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లికార్జున సోమవారం స్వయంగా పరిశీలించారు. ఉద్యోగుల కొరకు ఏర్పాటుచేసిన ఫెసిలిటేషను సెంటరుతో పాటు ఇతర జిల్లాల ఉద్యోగుల కోసం ఏర్పాటుచేసిన రిసెప్షన్ సెంటర్ నుండి అందుతున్న సేవలు, ఇతరత్రా ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ ఉద్యోగులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఎన్నికల విధులు నిర్వర్తించే ప్రభుత్వ ఉద్యోగులు, ఇతర జిల్లాల ఉద్యోగులు తమ ఓటుహక్కును వినియోగించుకునేందుకు ఈ నెల 5 నుంచి పోస్టల్ బ్యాలెట్ కార్యక్రమం ప్రారంభమైన సంగతి విదితమే. అందులో భాగంగా రెండో రోజు పెద్దఎత్తున ప్రభుత్వ ఉద్యోగులు హాజరై తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జీవిఎంసి అదనపు కమిషనర్ కె.ఎస్.విశ్వనాథన్, ఇతర ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి హెూం ఓటింగ్ ప్రక్రియ ప్రారంభం

**విశాఖపట్నం, మే 6, మేజర్‌న్యూస్:** ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు జిల్లాలో 85 ఏళ్లు దాటిన వయోవృద్ధులకు, 40 శాతం అంగవైకల్యం పైబడిన వారికి ఈ నెల 7, 8వ తేదీల్లో హెూం ఓటింగ్ నిర్వహిస్తామని, ఈ మేరకు జిల్లాలో పటిష్ట ఏర్పాట్లు చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున పేర్కొన్నారు. జిల్లాలో 1,404 మంది హెూం ఓటింగ్ కోసం దరఖాస్తు చేసుకున్నారని, ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేశామని సోమవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. మొత్తం 51 బృందాలను నియమించామని చెప్పారు. ఏడుగురు సభ్యులతో కూడిన అధికార బృందం ఈ ప్రక్రియను నిర్వహిస్తుందని తెలిపారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పీవో, ఇద్దరు సహాయకులు, వీడియో గ్రాఫర్, ఎస్కార్టు, పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో రహస్య పద్ధతిలో ఓటింగ్ ప్రక్రియ ఉంటుందని వివరించారు. అభ్యర్థులు అన్ని విధాలుగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఫాం-12డి ద్వారా ఇప్పటికే బీఎల్వోలకు దరఖాస్తు అందజేసిన ఓటర్లకు ఇంటివద్దే ఏడుగురు అధికారులతో కూడిన బృందం వెళ్లి ఓటింగ్ ప్రక్రియను నిర్వహిస్తుందని పేర్కొన్నారు. ఒక వేళ 7, 8వ తేదీల్లో ఎవరైనా మిగిలిపోతే మే 9వ తేదీన మరొకసారి అవకాశం కల్పిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. అప్పటికీ ఓటు హక్కును వినియోగించుకోక పోతే తన హక్కును కోల్పోయినట్లేనని స్పష్టం చేశారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు

# నిర్వహించేందుకు సమిష్టి కృషి చేయాలి

**ఉత్తర, పెందుర్తి నియోజకవర్గాల శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున**



**విశాఖపట్నం, మె 6, మెజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల విధుల్లో పాల్గొనె పీఓలు, ఏపీఓలు అప్రమత్తంగా ఉంటూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు సమిష్టి కృషిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున పిలుపునిచ్చారు. ఉత్తర, పెందుర్తి నియోజకవర్గాల పరిధిలో విధుల్లో భాగస్వామ్యమయ్యే పీఓల, ఏపీఓలకు ఏయూ ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన రెండో విడత శిక్షణ శిబిరాన్ని సోమవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగుకు సంబంధించిన ప్రక్రియపై అధికారులకు పూర్తిస్థాయి అవగాహన ఉండాలని అన్నారు. అందుకు ఈ శిక్షణ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. ఇప్పటికే తొలివిడత శిక్షణను ఇవ్వడం జరిగిందని, ఈ రెండవ విడత శిక్షణలో ఇంకా ఏమైనా సందేహాలుంటె వాటిని శిక్షణ శిబిరాల్లోనే నివృత్తి చేసుకోవాలని అన్నారు. ఎన్నికల అధికారులు ఓపికతో పోలింగ్ రోజున ఓటర్లకు పూర్తిస్థాయిలో సహకారం అందించాలని కోరారు. పోలింగ్ రోజున అప్రమత్తంగా ఉంటూ, ఓపికతో పని చేయాలని పేర్కొన్నారు. విధి నిర్వహణంలో సమయపాలన పాటించాలని, ఓటర్లకు అన్ని విధాలుగా పూర్తి స్థాయిలో సహకారం అందించాలని చెప్పారు. పోలింగ్ సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, ఎన్.ఐ.సి. డీఐవో చంద్రశేఖర్, అసిస్టెంట్ డీఐవో పాషా, ఉత్తర, పెందుర్తి నియోజకవర్గాల ఆర్వోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# వంశీ కృష్ణ శ్రీనివాస్ యాదవ్ ను గెలిపించండి

**- దక్షిణంలో డాక్టర్ కందుల జోరుగా ప్రచారం**

**- ప్రజల నుంచి అనూహ్య స్పందన**

**- ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా జానీ మాస్టర్ విచ్చేసారు**



**విశాఖపట్నం, మే 6, మేజర్‌న్యూస్:** బిజెపి, టిడిపి, జనసేన కూటమి విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ ని గెలిపించాలని, దక్షిణం జనసేన నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు అన్నారు. సోమవారం 32వ వార్డులో పలు ప్రాంతాలలో ఆయన పర్యటించారు. అల్లిపురం, నేరెళ్ల కోనేరు వంటి ప్రాంతాలలో ప్రతి ఇంటికి పర్యటించి నేరుగా ప్రజలను కలుసుకొని అభ్యర్థులు గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ అధికార మార్పుతోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. ప్రజలు కూడా అధికార మార్పు కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని తెలిపారు. విశాఖ దక్షిణంలో జనసేన పార్టీ క్షేత్రస్థాయిలో బలోపేతంగా ఉందన్నారు. నియోజకవర్గంలోని అన్ని వార్డులలో అన్నిచోట్ల జనసేన పార్టీకి ప్రజల నుంచి అనూష స్పందన వస్తుందన్నారు. రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే కచ్చితంగా కూటమి గెలవాలని చెప్పారు. విశాఖ దక్షిణంలో వంశీకృష్ణ శ్రీనివాస్ ని మెజార్టీ ఓట్లతో గెలిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో తెలుగు అర్జున్, దుర్గ రెడ్డి,బీజేపీ నాయకులు %ఎ%. శాలివాహన్ , కందుల కృష్ణ , వరద శ్రీను , కేదార్నాథ్ , బద్రీనాథ్ , రాజశేఖర్ రెడ్డి ,వీర మహిళలు , జనసైనికులు . పాల్గున్నారు.



# పంచకర్ల గెలుపు కోసం నాయకుల ప్రచారం



**పరవాడ, మే 6, మేజర్‌న్యూస్:** పంచకర్ల గెలుపు పెందుర్తికి మలుపు అంటూ జనసేన పార్టీ నాయకులు తెలియజేసిన పార్టీ నాయకులు పంచకర్ల విజయ కోసం గ్రామాల్లో భారీ ఎత్తున ప్రచారం నిర్వహిస్తున్నారు ఈ ప్రచారంలో భాగంగా సోమవారం రాత్రి మండలంలో గల కొత్త గొర్లివానిపాలెం గ్రామంలో పెద్ద ఎత్తున జనసేన పార్టీ కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా జనసేన పార్టీ తరపున పోటీ చేస్తున్న పంచకర్ల రమేష్ బాబు గెలుపొందితే ఈ ప్రాంత అభివృద్ధి ఎంతగానో మెరుగుపడుతుందని ప్రజలకు వివరించారు. కూటమి ప్రభుత్వ ఏర్పడిన వెంటనే అమలు చేయబోయే సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటి ప్రచారంలో ప్రజలకు వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వస్తె ప్రజలందరికీ మంచి రోజులు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన తెలుగుదేశం పార్టీ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈ బోనంగి పంచాయతీలో వైసిపి నాయకుల విస్తృత ప్రచారం



**పరవాడ, మే 6, మేజర్‌న్యూస్:** మండలంలో గల బొద్ధపువానిపాలెం గ్రామంలో 2 వ రోజు సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పరవాడ మండల మాజీ వైసిపి మండల పార్టీ అధ్యక్షులు బొద్దపు చిన్నారావు ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటి ప్రచారంలో పాల్గొని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గడప వద్దకు వెళ్లగా తమకు వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం లో మేలు జరిగిందని చెప్పుకొచ్చారు. పెందుర్తి వై.ఎస్.ఆర్.సి.పి అసెంబ్లీ అభ్యర్థి గా అన్నంరెడ్డి అదీప్ రాజ్ ను, అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థి గా పోటీ చేస్తున్న బూడి ముత్యాల నాయుడు ని మే 13 న జరగబోయే ఎన్నికల్లో ఎంపీ, ఎమ్మెల్యే ఓటును ఫ్యాన్ గుర్తు పై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పేద ప్రజలకు మేలు చేసే ప్రభుత్వం వైయస్సార్ పార్టీ అని, ప్రతి పేదవాడికి అనునిత్యం పథకాలు అందించి ఆదుకుంటున్న ప్రభుత్వం వైయస్సార్ ప్రభుత్వం. మీ కుటుంబంలో మేలు జరిగితేనే నాకు ఓటు వేయండి అని అభ్యర్థించిన ఏకైక నాయకుడు మన జగనన్న అని ఈసారి కూడా మన ఎమ్మెల్యే అభ్యర్థి అదీప్ రాజ్ గారిని గెలిపించి జగనన్నకు గిఫ్ట్ గా ఇవ్వాలని కోరారు. సమస్యలు ఉంటే అదీప్ రాజ్ గారి దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల వద్దకు వెళుతుంటే జగన్మోహన్ రెడ్డి దయవల్ల మాకు చాలా పథకాలు వచ్చాయంటూ లబ్ధి దారులు ఎదురు వచ్చి చెప్పడం ఎంతో ఆనందం ఇస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో చిట్టూరి రాజబాబు, కోమటి శేష సురేష్,, బొద్దపు అప్పారావు వార్డు మెంబర్,,బొండా శ్రీను,మేడిశెట్టి చిన్న ఈశ్వరరావు, మేడిశెట్టి రాజారావు, బొద్దపు వెంకటరమణ ఆర్మీ, నెల్లి శ్రీనివాసరావు, బొద్దపు అప్పల రాజు, బొద్దపు చిన్న అప్పలరాజు, బొద్దపు శ్రీనివాసరావు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.